# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 31, మే 2024 16 పేజీలు


## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

16 పేజీలో

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



*పరకాల, ప్రభాతవార్త*

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీయాక్టు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హన్మకొండ జిల్లా కలెక్టరన సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని




## ఇక్కడ కంచె చేను మేస్తోంది...!

- సర్కారుకే సవాల్ విసురుతున్న ఇసుక మాఫియా...!
- అనుమతి గోరంత... ఇసుక తోడేది కొండంత
- దొంగలతో చేతులు కలిపిన అధికారులు

వివరాలు 2 లో..


*ములుగు క్రైం, ప్రభాతవార్త:*

కాసుల వర్షం కురిపించే ఇసుక అక్రమ దందాకు కొందరు అధికారులే కవచమై నిలుస్తున్నారు. అక్రమ రవాణాను అడ్డుకోవాల్సి న అధికారులే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారట. అందుకే ఈ ప్రాంతంలోని ఇసుక మాఫియా దమ్ముంటే అడ్డుకోండి చూద్దాం అంటూ ఏకంగా సర్కార్‌కి సవాలు విసురుతున్నట్టు కనిపిస్తోంది. గిరిజన సొసైటీల వద్ద ఇసుక క్వారీకి అనుమతి పొందిన ఆ క్వారీని అలాగే ఉంచి నిబంధనలకు విరుద్ధంగా గోదావరిలో ఇసుకను తోడేస్తున్నారు. గోరంత అనుమతి పొంది కొండంత ఇసుకను అక్రమంగా విక్రయిస్తున్నారు. ఈ అక్రమార్కులకు టీఎస్ ఎండిసి శాఖలోని ముఖ్య అధికారులు కొందరు కొమ్ము కాస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి పగలు భారీ వాహనాలతో పెద్ద ఎత్తున వేల టన్నుల ఇసుకను తరలిస్తున్నప్పటికి పట్టించు కునే నాథుడు లేడు. అప్పుడప్పుడు విజిలెన్స్ దాడులు నామ మాత్రంగా జరుగుతాయి. విశేషమేమంటే భారీ వాహనాలతో ఇసుక తరలించే అక్రమార్కులు ఒక రోజు సాధారణ ట్రాక్టర్లు, నిబంధనల ప్రకారం గిరిజనుల దగ్గరుండి ఇసుక రవాణా చేస్తుంటారు. ఆ రోజు విజిలెన్స్ అధికారులు వస్తారు అంటే వారు వచ్చే సంగతి ముందే తెలుస్తుంది. అందుకే భారీ వాహనాలు పక్కనపెట్టి సాధారణ ట్రాక్టర్లు గిరిజనులు ఫోటోకి ఫోజులిచ్చి అంతా బాగుందంటూ రాసుకుని వెళతారు. ఆ బృందం వెళ్లాక మళ్ళీ భారీ వాహ నాలతో ఇసుక తోడటం



## ఓరుగల్లులో స్త్రీనిధి అధికారుల దౌర్జన్యం

- మహిళల నుండి చక్రవడ్డీ వసూళ్లు
- రుణం ఇచ్చే ముందు రూపాయి వడ్డి అని నమ్మబలికి మూడు రూపాయల వడ్డీ వసూలు చేస్తున్న అధికారులు



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

డ్వాక్రా గ్రూపు మహిళలకు శ్రీనిధి సంస్థ అధికారులు తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తామని నమ్మబలికి తమ క్రింది స్థాయి మేనేజర్లతో డ్వాక్రా గ్రూపు మహిళల నుండి చక్ర వడ్డీతో సహా వసూలు చేస్తుండటంతో రుణం తీసుకొని కట్టలేని స్థితిలో ఉన్న మహిళలు లబోదిబో మంటున్నారు. వరంగల్ శ్రీనిధి ఉన్నతాధికారి హుకుం జారీ చేస్తూ సోషల్ ఆడిట్ పేరా ఆడిట్ చేయిస్తున్నామని చెప్పి రుణం తీసుకున్న డ్వాక్రా గ్రూపు మహిళల పట్ల సోషల్ ఆడిట్ చేసే వారు దురుసుగా ప్రవర్తిస్తు న్నారన్న ఆరో పణలు ఉన్నాయి. నగరంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఓ మైనార్టీ మహిళా రెండు సంవత్సరాల క్రితం రూపాయలు 9లక్షలు రుణం తీసుకోగా అసలు వడ్డీ కలిపి, 16లక్షల రూపాయలు అయినట్లు ఆ మహిళా ప్రభాతవార్త ప్రతినిధితో

2 లో..

## సాగుకు 'సై'



- దుక్కులు దున్ని, సాగుకు సై అంటున్న రైతులు
- వాణిజ్య పంటలపై ఆసక్తి
- కోతుల ప్రభావంతో తగ్గుతున్న ఆపరాలు సాగు
- నాణ్యమైన విత్తనాలకోసం ఎదురుచూపు
- రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ
- వరికి రూ.5వందల బోనస్‌తో సన్నాల వైపు రైతులు మొగ్గు
- రోహిణి కార్తెతో నారుమడులను సిద్ధం చేసుకుంటున్న రైతులు

14లో

*నెల్లికుదురు, ప్రభాతవార్త*

రైతు అంటే వ్యవసాయంలో నిమగ్నమై భూమిని నమ్ముకుని ఉన్న వ్యక్తి, రైతే దేశానికి వెన్నెముక.. రైతు లేనిదే రాజ్యం లేదంటారు. భూమిని, ప్రకృతని నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న రైతులు తొలకరి వర్షాలు రావడంతో దుక్కులు దున్నుకోవడం మొదలు అటు తరువాత రోహిణి కార్తె ప్రారంభం అవడంతో వరిలో దీర్ఘకాలిక పంటలను వేసుకవడం కోసం ఓ ప్రణాళికను తయారు

## పత్తాలేని స్పెషల్ ఆఫీసర్లు

- ఖాళీగా గ్రామపంచాయతీల ఖాతాలు
- పంచాయతీ నిర్వహణకు ఇబ్బందులు
- అప్పుల ఊబిలో పంచాయతీ కార్యదర్శులు
- కార్యదర్శులపై పనిభారం



*రఘునాథపల్లి, ప్రభాతవార్త :*

ఈ ఏడాది జనవరి 31వ తేదీతో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. ఫిబ్రవరిలో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. వివిధ శాఖలకు చెందిన వారిని స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం

8 లో..

# అక్కల్‌చెరువు శిఖం భూముల అన్యాక్రాంతం?

**-నష్టపోతున్నామంటున్న మత్స్యకారులు**

**-విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి**



*చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త*

మండలంలోని అక్కల్‌చెడ గ్రామ పరిధిలోని అక్కలచెరువు రోజు రోజుకు ఆక్రమణకు గురవుతుంది. ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం సర్వే నెంబర్ 245లో 40.25 ఎకరాల విస్తీర్ణంలో చెరువు విస్తరించబడి ఉంది. కానీ ఇటీవలే చెరువు సమీపన భూమిని కొన్న కొందరు వ్యక్తులు ఏకంగా నడి చెరువులోనే హద్దులు ఏర్పాటు చేసుకుంటూ మొరంతో చెరువును పూడ్చుతున్నారని గ్రామానికి చెందిన ముదిరాజులు, రైతులు గురువారం చెరువు భూముల దగ్గర ఆందోళనకు దిగారు. దాదాపు 70మంది సభ్యత్వం కలిగిన మత్స్యకారులకు మా గ్రామం నుండి ఏకైక పెద్ద చెరువు ఇదేనని కొన్ని కుటుంబాలు చెరువుపై ఆధారపడి జీవిస్తున్నాయని కానీ ఇప్పుడు కొందరు బడా వ్యాపారులు చెరువునే పూడ్చి చదును చేయిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఈ చెరువు క్రింద దాదాపు 150 ఎకరాల సాగు పారకం ఉందని ఇలా చెరువును



పూడ్చుడం ద్వారా పంటలకు నీళ్లు రైతులకు సైతం గోసలు తప్పవని అన్నారు. వెంటనే సంబంధిత రెవెన్యూ, ఐబీ అధికారులు స్పందించి ప్రభుత్వ లెక్కల ప్రకారం చెరువు భూములను సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి మత్స్యకారులను రైతులను కాపాడాలని వారు కోరారు. ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేని పక్షంలో గ్రామస్తులను కలుపుకొని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముగ్ధుంపురం మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షులు బోనగిరి స్వామి, ముదిరాజ్ కుల పెద్దలు ముత్యం యాకయ్య, పెద్దమ్మల రాజేందర్, ముత్యం వీరస్వామి, ముత్యం రాజయ్య, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ పాల్గొన్నారు.

# ఇక్కడ కంచె చేను మేస్తోంది...!

**మొదటి పేజి తరువాయి :**

ఇసుక తోడటం మొదలవుతుంది. ఇది నిత్యం జరుగుతున్న తంతు ఇక వివరాల్లోకి వెళదాం... ములుగు జిల్లాలో ఇసుక దందాపై అధికారులు మొద్దు నిద్ర నటిస్తున్నారు. వాజేడు, వెంకటాపురం(నూగురు), మండలాల్లో ఇసుక దందాకు హద్దు లేకుండా పోతుంది. గిరిజన ఇసుక సొసైటీ క్వారీలను దక్కించుకున్న గుత్తేదారులు ఇసుక క్వారీలకు కేటాయించిన సరిహద్దులు దాటి గోదావరిలో ఎక్కడపడితే అక్కడ ఇష్టారాజ్యంగా ఇసుక తోడేస్తున్నారు. అమాయక ఆదివాసిలను మాయమాటలతో వంచిస్తున్నారు. సహజవనరులు కోకొల్లలు వున్నా వాజేడు, వెంకటాపురం మండలంలో వాటి విద్వంసం కూడా అదే స్థాయిలో జరుగుతోంది సంబంధిత శాఖ అధికారుల అండదండలతోనే ఇసుక దోపిడి యథేచ్ఛగా సాగుతోంది. అధికారుల ఆశీస్సులతో గోదావరిలో పగలు రాత్రి తేడా లేకుండా జరుగుతున్న అక్రమ దందాకు అధికారులే పచ్చజెండా ఊపారని బహిరంగంగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా టిఎస్ఎండిసి అధికారులు వ్యవహరిస్తున్న తీరు వారి స్వార్ధపూరిత ఆలోచనలకు ప్రతిరూపంగా నిలుస్తుంది.



**- తూ... తూ మంత్రపు విజిలెన్స్ తనిఖీలు-**

ఇసుక క్వారీలలో జరుగుతున్న అక్రమాలపై విజిలెన్స్ అధికారులు చేపడుతున్న తనిఖీలపై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి అతి భారీ యంత్రాలతో 15అడుగుల పైగా



గోదావరిలో తవ్వకాలు జరుపుతున్న విషయం అధికారులకు కనబడటం లేదా అని అంటున్నారు. మైనింగ్‌శాఖ, టిఎస్ఎండిసి శాఖల అధికారులు విజిలెన్స్ అధికారుల తనిఖీలపై ముందస్తు సమాచారంతోనే రైసింగ్ కాంట్రాక్టర్లు అంతా చక్కబెట్టుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఐదారు ట్రాక్టర్లు, కొంతమంది సభ్యులతో గోదావరి నుండి ఇసుక తరలిస్తున్నట్టు ఫోటోలకు ఫోజులిస్తున్న అధికారుల పనితీరుపై ఏజెన్సీ వ్యాప్తంగా తీవ్ర విమర్శలు రేకెత్తుతున్నాయి. ఐదు, ఆరు ట్రాక్టర్లటతో మాత్రమే ఇసుక తరలిస్తున్నారని నమ్మించే ప్రయత్నం జరుగుతోంది. పక్కనే పోసిన ఇసుక రాశులు చూస్తే ఆ ఆయిదారు ట్రాక్టర్లతో కొన్ని నెలల తరబడి తరలిస్తే గాని అంత ఇసుక పోగు కాదు. కానీ ఈ అక్రమార్కులు రెయ్యం పగుళ్లు భారీ వాహనాలతో తోలుతున్న విషయం అక్కడి ప్రజలు నిత్యం చూస్తున్నదే. సదరు విజిలెన్స్ అధికారులు అక్కడి ప్రజలను ఎవరిని అడిగినా అక్కడ జరుగుతున్న అక్రమం గురించి కళ్ళకు కట్టినట్టు చెప్పేస్తారు కానీ అధికారులు అటువంటి రిస్కు తీసుకోరు. ఇసుక రాసులపై సమగ్ర విచారణ జరిపితే అధికారులు చెబుతున్న కట్టు కథలు బయటపడతాయి. స్టాక్ యాడ్లో ఉన్న ఇసుక ఎన్ని ట్రాక్టర్లతో ఎన్ని రోజులుగా ఎంత మంది కూలీలతో పని జరిపించారో బహిరంగ విచారణ చేయాలని ప్రజలు కోరుతున్నారు. క్వారీలో జరుగుతున్న అక్రమాలను మరుగు పరుస్తూ ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు ఇస్తున్నారనని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**....రేజింగ్ కాంట్రాక్టర్స్‌తో ఏడి మైన్స్ టిఎస్ఎండిసి శాఖలు మిలాఖత్ ...?**

మన్యం ప్రాంతంలో ఇసుక దందాకు మాకు మేమే పోటి అంటూ అక్రమ తవ్వకాలలో మాకు మేమే సాటి అంటూ ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. అధికారంలో ఎవరుంటే మాకేంటి గిరిజన సొసైటీలను చెరబట్టి, ఆర్ధికంగా వారి పొట్టకొట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి అక్రమ అధికారుల జేబులు నింపామనే ధైర్యంతో వారు సర్కారుకే సవాలు విసురుతున్నారు. గోదావరి నుండి పగలు రాత్రి తేడా లేకుండా రోజుకు వందల లారీలు ఇసుక తోడేస్తుంటే నాలుగు ట్రాక్టర్లు ఫోటో తీసి అంతా బాగుందంటూ ఉన్నత అధికారులకు రిపోర్ట్ చేస్తున్నాను బిజినెస్ అధికారుల తీరును ప్రజలు చూసి నవ్వుకుంటున్నారు. ఈ ఇసుక దందాపై జిల్లా కలెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆదివాసి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

## ఓరుగల్లులో శ్రీనిధి అధికారుల దౌర్జన్యం

**మొదటి పేజి తరువాయి :**

గోడు వెల్లబోసుకుంది. అధిక వడ్డీల రూపేనా వసూలు చేస్తూ ఆలస్యంగా కడుతున్న మహిళల పట్ల అనుచిత వాఖ్యలు చేస్తూ ద్వాక్రా గ్రూపు మహిళలను టార్చర్‌లు పెడుతున్నట్లు విమర్శలు పెల్లుబిక్కుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సదుద్దేశంతో మహిళా సంక్షేమానికి మహిళలకు చేయూతనిచ్చే విధంగా రుణ సహాయం చేస్తున్నప్పటికి అధికారులు చక్రవడ్డీ వసూలు చేయడం ఏమిటని నగర మహిళలు అధికారుల తీరును నిరసిస్తున్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకే మహిళల నుండి బలవంతపు వసూళ్లు చేస్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. గతంలో పనిచేసిన మేనేజర్లు కొందరు డ్వాక్రా గ్రూపు మహిళల నుండి వసూలు చేసిన రుణం మొత్తాలను వారి ఖాతాల్లోకి మళ్లించుకోగా కొందరిపైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంతో మేనేజర్లు వసూలు చేసిన రుణం సైతం తమ వద్ద నుండి వసూలు చేస్తున్నట్లు మహిళలు ఆరోపిస్తున్నారు. స్త్రీ నిధి ఉన్నతాధికారి వేదింపుల పట్ల తగు విచారణ చేపట్టాలని మహిళలు జిల్లా కలెక్టర్‌ను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## నకిలీ విత్తనాలకు ఈ సారైనా బ్రేక్ పడేనా?

**-నకిలీ విత్తనాలతో మోసం**

**-పత్తి విత్తనాలను రైతులకు అంటగడుతున్న వ్యాపారులు**

*పరకాల-ప్రభాతవార్త:*

వానాకాలం సాగు మొదలు కాకముందే రూతులకు నకిలీ విత్తనాల బెడద ఎదురవుతోంది. రైతులు ఇప్పటికే తమ వ్యవసాయ భూములను శుద్ధి చేసుకుని ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. పత్తి, మిరప విత్తనాలను కొనుగోలు చేసుకుంటున్నారు. రైతులు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని పురుగుల మందుల దుకాణాల యజమానులు, బ్రోకర్లు నకిలీ విత్తనాలు అంటగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. కర్షకులు విత్తనాలు అమ్మే దుకాణాల ముందు బారులు తీరుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో వందలాది రకాల పత్తి విత్తనాలు బస్తాల రూపంలో, ప్యాకెట్ల రూపంలో వివిధ కంపెనీలవి అందుబాటులో వున్నాయి. టీవీలలో, పత్రికలలో సైతం ఫలానా కంపెనీ పత్తి విత్తనాలను వాడండి, అధిక దిగుబడిని పొందండి అంటూ విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. పురుగు మందులు, విత్తనాలు అమ్మే వ్యాపారులు తమకు లాభపాటి అయిన కంపెనీ విత్తనాలనే రైతులకు అంటగడుతున్నారు. ఇదే అదునుగా భావించి పక్క రాష్ట్రాల నుండి కల్తీ విత్తనాలను తెప్పించి విక్రయిస్తున్నారు. రైతులు ఏటా నకిలీ విత్తనాలను నాటి దిగుబడి రాక నష్టపోతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి మెలైనా పత్తి, మిరప విత్తనాల గురించి ప్రచారం చేయడంలో వెనుకంజ వేస్తున్నారు. నకిలీ విత్తనాలను అమ్మే దుకాణాలపై అధికారులు మొక్కుబడిగా దాడులు చేస్తున్నారు. దీంతో నకిలీ విత్తనాల బారిన పడి రైతులు మోసపోతున్నారు. ఆర్థిక నష్టాలతో కొందరు కర్షకులు ఆత్యహత్మలు చేసుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి. నకిలీ విత్తనాలు అమ్మే షాపుల లైసెన్సులను రద్దు చేయాలి. నమ్మకమైన దుకాణాల వద్ద విత్తనాలను, ఎరువులను రైతులు కొనుగోలు చేయాలి.

**కుప్పలు తెప్పలుగా నూతన వంగడాలు...**

మార్కెట్లోకి కుప్పలుతెప్పలుగా నూతన కంపెనీ విత్తనాలు పుట్టు కొస్తున్నాయి. దీంతో వ్యాపారులు రైతులకు అధిక దిగుబడినిస్తాయని మాయ మాటలు చెప్పి విత్తనాలను అంటగడుతున్నారు. తీర దిగుబడి రాక పోవడంతో తిరిగి రైతులు ప్రశ్నించగా మాకేం తెలియదని చేతులెత్తే స్తున్నారు. అసలే అప్పుల్లో ఉన్న రైతుల్ని మరి కోలుకోలేని స్థితికి తీసుకు వెళ్తున్నారు. దీనిపై అధికారులు ప్రత్యేక చొరవ చూపి మార్కెట్లో నకిలీ విత్తనాలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ వానాకాలంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా లేకపోతే అందరి కళ్లు కప్పి ప్రతి ఏటా చెలామణి అయ్యేవి నకిలీ విత్తనాలు ఇతర వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

## మల్లూరు శ్రీహేమాచలుడి హుండీ లెక్కింపు

**అమెరికా డాలర్లు, మలేసియా కరెన్సీ కూడా**

**13హుండీల్లో 11లక్షలకు పైగా ఆదాయం**

**ముగిసిన హుండీల లెక్కింపు**

*మంగపేట మే30, ప్రభాతవార్త*





మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామి బ్రహ్మోత్సవాలు 9రోజులు అంగరంగ వైభవంగా జరిగాయి. బ్రహ్మోత్స వాలు ముగియడంతో గురువారం హుండీల లెక్కింపు ప్రక్రియను ఎండోన్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకలు, మొక్కుబడులు నిమిత్తం మార్చి 27వ తేది నుండి మే29 వరకు 13హుండీలను ఏర్పాటు చేయగా లెక్కింపు పూర్తి చేశారు. 13హుండీలను లెక్కించగా నోట్ల రూపంలో 11,31,920 రూపాయలు రాగా నాణెముల ద్వారా 30,854రూపాయలు మొత్తం 11,62,774 ఆదాయం వచ్చిందని ఇఓ తెలిపారు. ఇతర దేశాలకు చెందిన అమెరికా డాలర్లు15, మలేషియా2, వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణా అధికారి మహేష్, మహబూబాబద్ డివిజన్ పరిశీలకులు కవిత, ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, రాఘవా చార్యులు, ఈశ్వర్‌చంద శర్మ, పవన్‌కుమారా చార్యులు, ఆలయ సిబ్బంది నిమ్మల రాజు, జానపద కళాకారులు, బృంధం తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పాలనలో కుంటుబడ్డ గ్రామాలు

## గ్రామాలలో తాగునీటి సమస్య

*కేసముద్రం, మే 30, (ప్రభాతవార్త)*



మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్య, తాగునీటి సమస్యలతో పాటు పలు పనులు ముందుకు సాగడం లేదు. గ్రామపంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది. దీంతో పాలన వ్యవస్థ పడకేసినట్లుగా మారిపోయింది. పారిశుద్య నిర్వహణ తీరు అధ్వాన్నంగా మారిపోయింది. మంచినీటి సమస్య గ్రామాలను వెంటాడుతోంది. పాలకవర్గాలు పని చేసిన రోజుల్లోనే సమస్యలతో సహజీవనం చేసిన ప్రజలు ఇప్పుడు అంతకంటే ఎక్కువగా ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. పేరుకు మాత్రమే ప్రత్యేకాధికారులుగా ఉంటున్న వారు గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి పట్టించుకోవడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వేసవి ఎండలు మండిపోతున్న ప్రస్తుత తరుణంలో గ్రామాలలో మంచినీటి కొరత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని నారాయణపురం, చెరువుముందుతండా గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. ఓ దశలో ఖాళీ బిందెలతో తండావాసులు ఆందోళన కూడా చేపట్టారు. దాదాపు అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉండగా పారిశుద్య పనులు కూడా పడకేసాయి. వర్షాకాలం నెత్తిమీదికొస్తున్న ప్రస్తుత తరుణంలో పారిశుద్యం



పట్ల నిర్లక్ష్యం రాజ్యమేలితే ప్రజలు అంటురోగాల బారిన పడక తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రత్యేకాధికారులు తమ గ్రామాలపై దృష్టి సారించి ఆయా గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

# నాయకపల్లి-టు-కొండగట్టు

## హనమాన్‌స్వాముల పాదయాత్ర

*గూడూరు, మే 30, (ప్రభాతవార్త)*

గత కొన్ని రోజులుగా ఆంజనేయస్వామి దీక్ష తీసుకొని నిత్యపూజలు జరుపిన భక్తులు దీక్ష విరమణకు సిద్ధమవుతున్నారు. జూన్ 1న హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా హనుమాన్ భక్తులు తమ దీక్ష విరమించనున్నారు. అయితే చాలా వరకు భక్తులు దూర ప్రాంతంలో ఉన్న తీర్థక్షేత్రాలకు తరలివెళ్లడం ఆనవాయితీ. ఇటు భద్రాచలం, అటు కొండగట్టుతో పాటు ఇతర ఆంజనేయస్వామి క్షేత్రాలకు వెళ్లి దీక్షా విరమణ చేపడతారు. భక్తులు బస్సుల్లో, రైళ్లల్లో, స్వంత వాహన సదుపాయంతో ఈ క్షేత్రాలకు వెళుతుంటారు. కొంతమంది ఆంజనేయస్వామిపై ఉన్న భక్తి పారవశ్యంతో కాలి నడకన క్షేత్రాలకు చేరుకుంటారు. ఇందులో భాగంగా మండలంలోని నాయకపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు హనుమాన్ దీక్షా స్వాములు కొండగట్టు క్షేత్రానికి గురువారం కాలినడకన బయలు దేరారు. గ్రామంలోని రామాలయంలో ఇరుముడి ధరించి బయలు దేరిన స్వాములు



180 కిలోమీటర్లు ప్రయాణించి జూన్ 1 కల్లా కొండగట్టు చేరుకోనున్నారు. అక్కడ ఆంజనేయస్వామిని దర్శించుకొని దీక్ష విరమణ చేపట్టి తిరుగుముఖం పడతారు. గురుస్వాములు కుండె కుమారస్వామి, తండ శ్రీనివాస్, మిగతా స్వాములు గంధం సురేష్, గుండె చరణ్, గైరబోయిన నరేష్‌లు పాదయాత్రగా కొండగట్టు క్షేత్రానికి వెళుతున్న వారిలో ఉన్నారు. ఆంజనేయస్వామిపై ఉన్న భక్తితో కాలి నడకన ఆయన సన్నిధికి చేరుకునే ఆనందంతో బయలు దేరినట్లు దీక్షా స్వాములు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి అండగా గ్రామపెద్దలు

*గూడూరు, మే 30, (ప్రభాతవార్త)*



మండలంలోని వెంగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అల్వాల శ్రీను హఠాన్మరణం చెందగా ఆయన కుటుంబ సభ్యులను గ్రామపెద్దలు, మిత్రులు పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీను మృతి పట్ల తమ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు గురువారం రూ.17500లు అందజేసారు. ఈ కార్యక్రమంలో కుందూరు శోభన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కట్ల భవాని, విష్ణు, మాజీ ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, సూర్యనారాయణ, సంతోష్, రాఘవరెడ్డి, వెంకటిరెడ్డి, లింగయ్య, ఈర్య, రాజాలు, యాదగిరి తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కూడా మృతుడు శ్రీను కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో బొల్లికొండ మధు, ముత్యం లక్ష్మీనారాయణ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు విత్తనాలు ప్రభుత్వమే అందించాలి

*గంగారం, మే 30, (ప్రభాతవార్త)*



రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ప్రభుత్వమే అందజేయాలని అఖిలభారత రైతుకూలి సంఘం రాష్ట్రనాయకుడు బూర్క వెంకటయ్య డిమాండ్ చేసారు. ఈమేరకు తమ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారం గంగారం తహసిల్దార్‌కు అందజేసారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ వ్యవసాయసాగు సమయం ఆసన్నమైనందున రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయడంలో ప్రభుత్వ విఫలమవుతున్నదని, ప్రైవేటు కంపెనీలు రైతులకు నకిలీ విత్తనాలను అంటగడుతున్నాయని ఆరోపించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులకు అన్ని రకాల విత్తనాలను, ఎరువులను ప్రభుత్వమే నేరుగా అందజేయాలని డిమాండ్ చేసారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారుల దోపిడిని అరికట్టాలని, రైతు రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను ఇవ్వాలని, ధాన్యానికి రూ.5 వందల బోనస్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యాప వెంకటన్న, ఈసం జగ్గారావు, వజ్జ సమ్మక్క, శ్రీశైలం, పోతక్క, సుమలత, అనంతరావు పాల్గొన్నారు.




# అమ్మ ఆదర్శపాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

*కేసముద్రం, మే 30, (ప్రభాతవార్త)*

కేసముద్రం, ఇనుగుర్తి మండలాల్లోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు పాఠశాలల ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని అదనపు డీఆర్‌డీఓ శాంతకుమారి ఆదేశించారు. ఈ రెండు మండలాలకు చెందిన సమీక్షా సమావేశాన్ని కేసముద్రంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించారు. ఆదర్శ పాఠశాలల్లో ఎంపిక చేసిన వివిధ పనులను జూన్ 5లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల బ్యాంకు ఖాతాలలో జమైన గ్రాంటుల నుండి పనులు పూర్తి చేసిన వారికి చెల్లించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పీఆర్ డిఇ రాజలింగం, రెండు మండలాల నోడల్ హెచ్ఎంలు జగన్మోహన్‌రెడ్డి, మంగతాయి, ఎంపిఓ ప్రసాద్, విజయసుశీల, మానస తదితరులు పాల్గొన్నారు.

# బాలింతరాలి మృతిపై విచారణ

*గూడూరు, మే 30, (ప్రభాతవార్త)*



గూడూరు పట్టణ శివారు చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఓ బాలింతరాలు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గత సంవత్సరం మృతి చెందిన సంఘటనపై మానుకోట డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష గురువారం విచారణ జరిపారు. ఈమేరకు ఆరోజు చంద్రుగూడెంలోని సబ్‌సెంటర్‌ను సందర్శించిన ఉపజిల్లా వైద్యాధికారి అంబరీష అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్యాధికారి యమునతో కలిసి బాధితుల ఇంటికి వెళ్లి జరిగిన సంఘటనపై కుటుంబ సభ్యులతో మాట్లాడి విచారించారు. అంతకుముందు సబ్‌సెంటర్‌లోని అన్ని రికార్డులను అంబరీష్ తనిఖీ చేసారు. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం పొందేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని జాతీయ వైద్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని కోరారు. రానున్న వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ వెంట సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాస్, పిహెచ్‌సి సూపర్‌వైజింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలి

*గంగారం, మే 30, (ప్రభాతవార్త)*

మండలంలోని విత్తనాల దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, ఇందుకు భిన్నంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇంచార్జి మండల వ్యవసాయాధికారి హెచ్చరించారు. గంగారం రైతు వేదికలో మండలానికి చెందిన విత్తన వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసిన ఏఓ వారికి పలు సూచనలు, జాగ్రత్తలు వివరించారు. అనుమతి పొందిన కంపెనీలకు చెందిన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, ప్రతి రైతుకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. స్టాక్ బోర్డులు అందుబాటులో ఉంచి ప్రతి రిజిష్టర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఎమ్మార్పీకి లోబడి మాత్రమే విత్తనాలు విక్రయించాలన్నారు. రైతు వారీగా ప్రతి నిత్యం అమ్మిన విత్తనాల వివరాలను రిజిష్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. రైతులు కూడా విత్తనాల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.



# అభివృద్ధి ప్రధాతకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**-కాటారం సబ్ డివిజన్ వ్యాప్తంగా శ్రీధర్‌బాబుకు వెల్లువెత్తిన శుభాకాంక్షలు**

**-కాటారంలో 55కిలోల కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు**



*కాటారం, మే 30, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 55కేజీల భారీ కేక్ కట్ చేసి పండ్లు, మిఠాయిలు పంచి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీధర్‌బాబుకి మండల కాంగ్రెస్ పార్టీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీధర్‌బాబు మారుమూల ప్రాంతమైన మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపి విద్యారంగలో మన ప్రాంతాన్ని ముందుంచారన్నారు. అదేవిధంగా మారుమూల అటవీ ప్రాంతాలకు విద్యుత్, రవాణా సౌకర్యాలు కల్పించారని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీధర్‌బాబు ఉన్నత స్థానంలో నిలిచారని, రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ మండల కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీధర్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోత్ సుగుణ, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న-రమేష్ రెడ్డి, అయిత శకుంతల, తెప్పెల దేవేందర్ రెడ్డి, కొట్టె ప్రభాకర్, కామిడి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**-కేక్ కటింగ్ చేసి సంబరాలు**

**-ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ**

*మల్హర్‌రావు, మే 30, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 55వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం సుమారు 400మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు, సోసైటీ డైరెక్టర్ ఇప్ప మొండయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందల రాహూల్, గ్రామశాఖ అధ్యక్షులు జక్కుల వెంకటస్వామి, బండారి నరసింహరావు, అజ్మీర రాఉ, మండల విష్ణువర్ధన్ రెడ్డి, యూత్ నాయకులు బొబ్బిలి హేమంత్, శ్యామ్, రాములు, కుమార్ స్వామి, మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి జన్మదినోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నీ నిర్వహించిన పవన్ శర్మ

*కాళేశ్వరం, మే 30, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రీమీయర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరై విన్నర్ రన్నర్ టీంలకు మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ బహుమతులను అందజేశారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాళేశ్వరం గ్రామంలో వారం రోజుల నుండి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉడాన్ టీం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంను ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు జన్మదినం రోజున బహుమతులను అందజేయడం గొప్ప విషయమని పవన్ శర్మ అన్నారు. టోర్నమెంట్‌కు మొదటి బహుమతి రూ.10,116 మండల ప్రధాన కార్యదర్శి పవన్ శర్మ, ద్వితీయ బహుమతి రూ.5,116 కాకిరాల పవన్ శర్మలు అందజేశారు. టోర్నమెంట్‌లో పది టీంలు పాల్గొనగా ఉడన్ టీం ప్రథమ బహుమతి గెలుపొందగా యంగ్ ఫైటర్స్ రన్నర్‌గా నిలిచారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, సీనీయర్ నాయకులు హైదర్, యూత్ అధ్యక్షులు నిట్టూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐటి మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

*కాళేశ్వరం, మే 30, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గురువారంద రోజున కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో శ్రీపాదరావు విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ఐటి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 55వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, ఎంపిటిసి రేవెల్లి మమత నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేంగాని అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మైనారిటి సెల్ జాయింట్ సెక్రెటరీ షేక్ జానీ, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు షేక్ బాబా, ప్రచార కార్యదర్శి షేక్ షకీల్, సీనియర్ నాయకులు మాచెర్ల సారయ్య, కొండ్రా రాజబాబు, గందేసిరి మధుసూదన్, సుంకరి సీతయ్య, యూత్ నాయకులు అమృతపు సారయ్య, మాచర్ల అరుణ్, పెండ్యాల సంతోష్, కొండ్ర రాజశేఖర్, సయ్యద్ ఇమ్రాన్, పెంటి కాంత్, తదితరులు పాల్గొన్నారు.



## రేపు హనుమాన్ దేవాలయంలో మహా అన్నదానం

*గణపురం, మే 30, ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రంలోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో జూన్ 01 గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని అన్నదాత బోనాల రాజమౌళి ఉమారాణి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వేద పండితులు ఆలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలచార్యులు తెలిపారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి హనుమాన్ మాలాధారణ భక్తులు గ్రామ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## హామీని నెరవేస్తుందని విశ్వసిస్తున్నాము

*మొగుళ్ళపల్లి,మే30,ప్రభాతవార్త :*

తెలంగాణలో కులగణనపై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేరుస్తుందనే నమ్మకాన్ని విశ్వసిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వం కులగణన కమిషన్ ఏర్పాటు చేసి, సమగ్ర కుల గణన చేసి, రిజర్వేషన్ల పెంపు తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్తారాని నమ్ముతున్నామన్నారు.శాస్త్రీయమైన కుల గణన ద్వారానే భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన వివాదాలు రాకుండా బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు.

# క్రీడాకారులకు టీషర్ట్‌లు పంపిణీ...

*కాళేశ్వరం, మే 30, ప్రభాతవార్త*



కాళేశ్వరంలో గత నాలుగు రోజుల నుండి ఉడాన్ టీం ఆధ్వర్యంలో జరుగుతున్న కాళేశ్వరం ప్రీమియర్ లీగ్ టోర్నమెంలో భాగంగా గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు పుట్టినరోజు సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సర్పంచ్ గంట రాంనారాయణ గౌడ్ ఉడాన్ టీం సభ్యులకు 12 టీ షర్ట్‌ల పంపిణీ చేశారు. అనంతరం రాంనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఐటి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు జన్మదినం రోజున క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు పంపిణి చేయడం సంతోషకర విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శి షేక్ షకీల్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు షేక్ బాబా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమృతపు సారయ్య, కంకునాల బాపు, యువజన నాయకులు కొండ్రా రాజశేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయంలో కాంగ్రెస్ నాయకుల పూజలు

*కాళేశ్వరం, మే 30, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండల కాళేశ్వరం ఐటి శాసనసభ వ్యవహార శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి పేరట అభిషేకం కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం శ్రీ శుభానంద దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రచార కార్యదర్శి షేక్ షకీల్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు షేక్ బాబా, సీనియర్ నాయకులు మాచెర్ల సారయ్య, సుంకరి సీతయ్య, హైదర్ యువజన నాయకులు పెండ్యాల సంతోష్ కొండ రాజశేఖర్ పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలను వెంటనే పూర్తి చేయాలి

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరు చేయబడిన పనులను పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు పూర్తి చేసి అందంగా ముస్తాబు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం పరకాల మండలంలోని కామారెడ్డిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పరకాల ఉర్దూ మీడియం పాఠశాలలో పనులు అసంపూర్తిగా ఉన్న వాటిని వెంటనే పూర్తి చేసి పంపిస్తే వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందని పనులు పూర్తి అయిన పాఠశాలలో పేయింటింగ్ చేసిన తర్వాత బేంచీలు, కుర్చీలు తదితర సామాగ్రి సరఫరా చేస్తామని అన్నారు. కాంపౌండ్ వాల్ ఉన్న పాఠశాలల్లో లోపల మంచి మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ఎరువులు విత్తనాల దుకాణాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. రైతులకు నకిలీ విత్తనాలు అమ్మరాదని ఒకవేళ ఏవైనా ఫిర్యాదులు వస్తే దుకాణాలపై తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారిని ఎప్పటికప్పుడు తమ సిబ్బందితో తనిఖీలు చేయించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల ప్రత్యేకాధికారి డా. వెంకట నారాయణ, రెవిన్యూ డివిజనల్ అధికారి డా. కే. నారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ ఏ. వీ. భాస్కర్, మున్సిపల్ కమీషనర్ నరసింహ, మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, ఐకెపి ఏపీయం క్రాంతి సంబంధిత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వీవోఏలు, టియల్‌యఫ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పర్వతగిరిలో మండల సర్వసభ్య సమావేశం

*పర్వతగిరి, మే 30, ప్రభాతవార్త*




పర్వతగిరి మండల సమావేశ మందిరంలో ఎంపీపీ లునావత్ కమలాపంతులు అధ్యక్షతన జరిగగిన మండల సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, తాహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్‌లతో పాల్గొన్న జిల్లా కోఆప్టెడ్ సభ్యులు మహమ్మద్ సర్వర్ ఎన్నికల కోడ్ ఉన్నందున సమావేశంలో ఏ విషయాలు చర్చించకుండానే వాయిదా వేయడం జరిగింది. సభలో వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ముగియగానే వెంటనే కుల గణన చేపట్టాలి

**-బీసీల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటం చేయాలి**

**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్**

*ప్రభాతవార్త-సుబేదారి:*

శాస్త్రీయమైన కుల గణన చేయడం ద్వారానే భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉంటుందని, అప్పుడే బీసీలకు సమగ్ర న్యాయం జరుగుతుందని, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ చూపి వెంటనే కుల గణన చెపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్ అన్నారు. హన్మకొండలో ఆయన మాట్లాడుతూ కుల గణనలో పౌరుల మొత్తం సమాచారంతో పాటు వారి కులాల సమాచారం కూడా సేకరిస్తారు. వివిధ కులాల స్థాయి, వారి ముందడుగు, వెనుకబటు స్థాయి, ప్రభుత్వ ఉద్యోగాలలో వారి ప్రాతినిధ్యం, ఇతర సమాచారాన్ని కుల గణన నుండి ప్రభుత్వం తెలుసుకుం టుందాని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో ఏయే కులాలు లబ్ది పొందుతున్నాయి, ఏయే కులాలు వారికి అందకుండా పోతున్నాయనే సమాచారం కుల గణన ద్వారా వెలుగులోకి వస్తుందని రవికృష్ణ స్పష్టం చేశారు. అప్పుడే సమాజంలోని వెనుకబడిన కులాల అభ్యున్నతికి సరైనా చర్యలు తీసుకోవచ్చున్నారు. 2014లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2015లో, అప్పటి ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ సామాజిక ఆర్థిక, కుల గణన డేటాను బహిరంగపరుస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. కానీ దానిపై కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. 2018లో జనాభా గణన అంశంపై జరిగిన సమావేశంలో



పాల్గొన్న తర్వాత అప్పటి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కుల గణనను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అయితే ప్రస్తుత హోంమంత్రిత్వ శాఖ 2021 దశాబ్ద జనాభా గణనలో కుల గణనను నిర్వహించడానిఇ నిరాకరించిందని అన్నారు. జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ కూడా కుల గణన నిర్వహించాలని భారత ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని, అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కుల గణన విషయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీని కచ్చితంగా నెరవేరుస్తుందని నమ్ముతున్నామని, రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల కుల గణన చేపట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రవికృష్ణ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

# ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి హనుమకొండ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల కార్మిక నాయకులు మాట్లాడారు. శుక్రవారం 10గంటల 30 నిమిషాలకు కార్మిక సదస్సు బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ బాలసముద్రంలో జరుగుతుంది. కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కార్మికుల సమస్యలపై చర్చించి తీర్మానాలు ప్రవేశపెట్టి ప్రభుత్వం పట్ల ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించారు. కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనా మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి కుటుంబాలకి నెలకి 15వేల భృతి ఇవ్వాలని కోరారు. కార్మిక భవన్ నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలని కోరారు. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు కార్మికులందరికీ కల్పించాలని కోరారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగాని పిలుపునిచ్చారు. తాను పదవిలో ఉన్న లేకున్నా ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా కార్మికుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్మిక హన్మకొండ జిల్లా కన్వీనర్ నాయిని రవి, పుల్ల శ్రీనివాస్, నాయకులు ఇంజాల మల్లేశం, రవీందర్ రెడ్డి, తేలు సారంగపాణి, కాస్వజు ప్రవీణ్, సన్ను సంజీవ, శ్రీధర్ రెడ్డి, అరుణ్ కుమార్, కాటపురపు రాజు, భిక్షపతి, కృష్ణ, ఎస్ రవి, వివిధ సంఘాల కార్మిక నాయకులు పాల్గొన్నారు.




# గ్రూప్-I పరీక్ష నిర్వహణకు పకడ్బంధీ ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలలో జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 పరీక్షా నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వాహణపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్ వన్ పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతతో పాటు పరీక్ష కేంద్రాల చుట్టు ఉన్న పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పర్యవేక్షించాలన్నారు. పరీక్ష పూర్తయ్యేంత వరకు నిరంతరం నిఘా తప్పనిసరి అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థుల కోసం పరీక్షా కేంద్రాలతో ఎటువంటి లోటు పాట్లు లేకుండా చూడాలని కోరారు. ఈ ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీఎం. ఎ. భారీ, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఆర్టీసి డీఎం ధరంసింగ్, అన్ని పరీక్షా కేంద్రాల అధికారులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్ర రూపుమాపాలని చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి

**-మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

*ప్రభాతవార్త-సుబేదారి:*



తెలంగాణ చరిత్రను రూపు మాపాలని చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ నిర్ణయంగా భావించడం లేదు. తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకోని వ్యక్తి, చరిత్రపై అవగాహన లేని వ్యక్తి చరిత్రను చెరిపివేయాలని చేస్తున్నాడు. ఆ దుర్చర్య తప్పు అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చరిత్ర గుర్తులను తొలగిస్తుంటే వరంగల్ జిల్లా మంత్రులు వ్యతిరేకించకపోవడం సిగ్గు చేటన్నారు. కాకతీయులు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అనేక కార్యక్రమాలు చేశారు. ప్రజా వ్యతిరేక పనులు చేయలేదన్నారు. టెంపుల్స్, ట్యాంక్స్, టౌన్స్ విధానంతో కాకతీయులు పాలన అందించారన్నారు. ఆ లోగో ఉంటే కేసీఆర్ ప్రజల మదిలో ఉంటారని పిచ్చి ఆలోచనతో, లోగో తీసేస్తే కేసీఆర్‌ను దూరం చేయొచ్చనే ఆలోచనతో ఉన్నట్లు భావిస్తున్నారన్నారు. కాకతీయ కళా తోరణాన్ని తీసేస్తే చరిత్రను తీసేసిన ద్రోహులుగా మిగిలిపోతారన్నారు. కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నప్పుడు మేమంతా వ్యతిరేకించాం. రేవంత్ రెడ్డి చరిత్రకారులతో చర్చిస్తాం అన్నారు. సబ్ కమిటీ వేస్తాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాకతీయ కళా తోరణాన్ని అధికారిక చిహ్నం నుంచి తొలగిస్తే మరోసారి దశల వారీగా ఉద్యమం చేస్తామన్నారు. జిల్లా మంత్రులకు అడుగడుగునా నిరసన తెలియజేస్తామని అన్నారు. నిజమైన కాంగ్రెస్ వాదులు రేవంత్ నిర్ణయాన్ని వ్యతిరేకించాలన్నారు. తుగ్లక్ పాలనను ప్రజలు తిప్పకొట్టాలన్నారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు ఇక్కడ ప్రజల ఆకాంక్షలను ముఖ్యమంత్రిగా తెలియజేయాలన్నారు. నేడు ఉదయం 11గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు.

# కాలువ పనుల్లో అవినీతి బాగోతం...!

రోడ్డు పనులు ఇంత అధ్వానంగా ఉంటాయా ?

నిర్లక్ష్యపు వ్యవహారంలో ఆ శాఖ అధికారులు

క్యూరింగ్ లేకపోవడంతో ఎండకు పగుళ్ళ తేలిన వైనం

నత్తనడకన చేస్తున్న డ్రైనేజీ కాలువ పనులు

కోట్లు కొల్లగొడుతున్న నాణ్యత లేని పనులు

**మేడారం, ప్రభాతవార్త :**

ప్రజల కోసం చేపట్టే ఈ కాలువ పనులు అవినీతిమయంగా ఉన్నాయి. వర్షపు నీళ్ళు నిల్వ లేకుండా నిర్మిస్తున్న సైడ్ కాలువ పనులు ఇష్టారాజ్యాంగా చేస్తున్నారు. మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు నుంచి ప్రారంభం అయిన పనులు అక్కడక్కడ ఆగుతున్నాయి. ఆశ్రమ పాఠశాల సమీపంలో నిలిపివేశారు. మళ్ళీ 50 మీటర్ల వరకు ఖాళీగా ఉంచి జీసీసీ డిపో సమీపంలో మళ్ళీ నిర్మించారు. మసీదు వైపున అక్కడక్కడ పనులు చేస్తున్నారు. కానీ కాలువ పనులు చేసి స్లాబ్ వేసిన తరువాత నీళ్ళలో క్యూరింగ్ చేయాల్సి ఉంటుంది. అప్పుడే పనులు పటిష్టంగా ఉంటాయి. కానీ పనులు చేసే సమయంలో కూలీలు, క్యూరింగ్ చేయకుండా వదిలి వేస్తున్నారు. పనులు ఇంకా సాగడం విమర్శలకు దారి తీస్తుంది. కాలువ పనులు చేయబట్టి ఆరు నెలల కాలం దాటిపోయింది. జూన్ మాసం వస్తే వర్షపు నీళ్ళు నిండుకుని ఉంటాయి. ప్రయాణికులకు ఆటంకం ఏర్పడుతుంది. ఈ విధంగా అయితే పనులు తొందరగా పాడైపోతాయని అంటున్నారు. లక్షలాది రూపాయలతో నిర్మించిన సైడ్ కాలువ పనులు ఇష్టారాజ్యంగా





చేస్తున్నారు. ఎక్కువ మంది మేస్త్రీలు, కూలీలను ఏర్పాటు చేసినట్లు అయితే పనులు తొందరగా పూర్తి అయ్యేవి. కానీ కాంట్రాక్టర్ దగ్గర లేకపోవడంతో తక్కువ మంది కూలీలను పెట్టడంతో నెమ్మదిగా చేస్తున్నారు. పనులను పటిష్టంగా ఉండేందుకు స్పీడ్‌గా చేసేందుకు సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా పోయింది. లక్షలాది రూపాయలను పనుల పేరుతో దుర్వినియోగం చేస్తున్నారు. మండల కేంద్రంలోని గ్రామాలు, గ్రామస్తులు, పనుల కోసం వచ్చిన ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఈ పనులపై జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి నాణ్యత చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోగా .. అటు కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. ఇప్పటికైనా రోడ్డు పనులు తొందరగా పూర్తి చేసినట్లు అయితే వర్షాకాలం రాకముందు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది.




## మహ్మద్‌గౌస్ పల్లెలో హనుమాన్ జయంతి

భక్త జనులకు సహ్యాద్రి స్టోన్ క్రషర్స్

ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**ములుగు, మే 30, ప్రభాతవార్త :**

హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా సహ్యాద్రి స్టోన్ క్రషర్స్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు వేద పండితులచే జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హనుమాన్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. జయంతి ఉత్సవాలను విచ్చేసే భక్తులు ఉదయం 9 గంటల వరకు రావాల్సిందిగా వారు కోరారు.

# పేకాట ముఠా గుట్టు రట్టు

మేడారం అడవుల్లో జూదం ఆడుతూ పట్టుపడిన వైనం

పేకాట రాయుళ్ళ ముఠాపై అటు పస్ర, ఇటు తాడ్వాయి పోలీసులు నిఘా

లక్షల నగదు, మొబైల్ ఫోన్‌లు స్వాధీనం

**మేడారం, ప్రభాతవార్త :**

పేకాట ఆడుతూ జల్సాలకు మరిగిన ఈ వ్యవహారంపై లక్షలు దాటి కోట్లలో ఆట సాగుతుంది. జాతరకు అని వస్తున్న చాలా మంది వ్యసనపరులు పెద్ద వాళ్ళే అనుకుంటే పొరపాటే అవుతుంది. వీళ్ళ చాటున యువకుల ముఠా కూడా ఉంది. రెండు, మూడు ముఠాలుగా ఏర్పడి ఆడుతున్నారు. ఈ విషయం కాస్తా .. జాతరలోనే బయటకు పొక్కింది. ఈ ముఠాను ఎలాగైనా పట్టుకోవాలని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి పథకం వేశారు. మరోక వైపున ఇంటెలిజెన్స్ అధికారులకు తెలియడంతో వాళ్ళు సైతం దాడులు చేసే దిశగా అడుగులు వేసినట్లు తెలిసింది. ఇంటెలిజెన్స్‌లో పనిచేస్తున్న మరోక అధికారి తాడ్వాయి, పస్ర, మేడారం జాతర ఏరియా అంత ఆపరేషన్ చేస్తున్నట్లు సమాచారం. ఎట్టకేలకు పేకాట ముఠా కాలం చెల్లినట్లు అయింది. ఇదిలా ఉండగా మరోక ముఠా సభ్యులుమేడారంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఇంగ్లీష్ మీడియం వెనుక వైపున వెళ్ళే రోడ్డు నుంచి కొంగలమడుగు ఉంటుంది. ఈ గుట్ట ప్రాంతం చిక్కగా ఉండడం మూలంగా అప్పట్లో నక్సల్స్‌కు స్థావరంగా ఉండేది. కానీ ఇప్పుడు ఈ ప్రాంతం పేకాట ఆటగాళ్ళకు అడ్డాగా మారింది. పోలీసుల రాకను పసిగట్టిన ఈ ముఠాలోని కొందరు వ్యక్తులు పారిపోయారు. తెలుసుకోకుండా ఆటపై దృష్టితో చూస్తున్న వాళ్ళు పోలీసులకు చిక్కారని తెలిసింది. ఇదిలా ఉండగా మేడారం అడవుల్లో పేకాట అనేది పెద్ద ఎత్తున నడుస్తుంది. ఇప్పుడు పట్టుపడింది. చిన్న ముఠా. మూడవది పెద్ద అని తెలుస్తుంది. 16 మంది సభ్యులు గల మంచిర్యాల, వరంగల్ జిల్లాకు చెందిన ఈ ముఠా సభ్యుల నుంచి రూ.14లక్షల నగదు, 25 మొబైల్‌ఫోన్‌లు పోలీసులకు పట్టుబడ్డాయి. మొదటి ముఠా నుంచి కొంత నగదు మాత్రమే లభించినట్లు తెలిసింది. ఈ ముఠాలోని సభ్యులు మేడారం, నార్లాపురం, కాల్వపల్లి, బయ్యక్కపేట గ్రామాలకు చెందిన వాళ్ళుగా పోలీసులకు తెలిసింది.







## అయిలు కొమురమ్మ కుటుంబానికి అండగా నిలిచిన గండ్రకోట సుధీర్



**ములుగు, మే 30, ప్రభాతవార్త :**

గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గండ్రకోట సుధీర్ యాదవ్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు రెక్కాడితే డొక్కాడని కుటుంబం నిరుపేద దళిత కుటుంబం కు చెందిన ములుగు జిల్లా సఫాయి వాడకు చెందిన అయిలు కొమురమ్మ కుటుంబానికి అండగా నిలిచారు. అనంతరం గండ్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మానవతా వాది ములుగు జిల్లాలో పేద ప్రజలకు అండగా నిలిచే పేద ప్రజల ప్రజానేత గండ్రకోట సుధీర్ అన్న అని తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాడని నిరుపేద కుటుంబానికి మరో ధైర్యాన్ని ఇచ్చాడు అందులో భాగంగానే అయిలు కొమురమ్మ కుటుంబానికి సుధీర్ సేవా ఫౌండేషన్ ఉందని అధైర్య పడవద్దని మీకు సేవ చేయడానికి మా సంస్థ ఉందని బాధితురాలుకు సేవా ఫౌండేషన్ సభ్యులు తమదైన శైలిలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మేరుగు సంతోష్, ఎనగందుల శ్రవణ్, వెంకటేష్, రాజు నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు అందజేయాలి

మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి



**పరకాల,మే 30, ప్రభాతవార్త**

రైతులకు పత్తి విత్తనాలు అందించడంలో అటు ప్రభుత్వం,ఇటు అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రాజ్యమంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని విమర్శించారు.వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు ముందస్తుగా పత్తి విత్తనాలు అందకపోవడంతో రైతులు షాపుల వద్ద పడిగాపులు కాస్తున్నారని, అయినప్పటికీ జిల్లా వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.వానాకాలం సీజన్‌లో రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న ఖరీఫ్‌లో విత్తనాలు ఎలా అందిస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఏఈఓలు కూడా సమయపాలన పాటించడం లేదని,దీంతో మండల రైతులకు అనేక కష్టాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఎప్పటికప్పుడు వీటి అమ్మకాలపై వ్యవసాయశాఖ అధికారులు నిఘా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు.ఫర్టిలైజర్ దుకాణా షాపుల్లో అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.వ్యవసాయ శాఖ అదికారులు మండల రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**పాల్వంచ క్రైం, మే 30 – ప్రభాతవార్త:**

భార్య కాపురానికి రావడం లేదని మద్యం మత్తులో ఉన్న వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి... అశ్వాపురం మండలం గొందిగూడెంకు చెందిన కొమరం పెదగంగరాజు కుమారుడు కొమరం రాము (32)కు తొమ్మిదేళ్ల క్రితం పాల్వంచ మండలం కారెగట్టుకు చెందిన యువతి అరుణతో వివాహం జరిగింది. తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు రావడంతో అరుణ పాల్వంచలోని తన పుట్టింటికి వచ్చింది. దీంతో తన భార్య కాపురానికి రావడం లేదని మనోవేదనకు గురైన రాము తరచూ మద్యం సేవిస్తూ ఇంట్లో తన భార్య లేకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించేవాడు. ఈ నేపద్యంలో ఈ నెల 29వ తేదీన అరుణ దగ్గరకు వచ్చిన మృతుడు కాపురానికి రమ్మని పిలవగా రాత్రి అయిందని, రేపు ఉదయం వెళ్దామని చెప్పింది. అయితే మద్యం మత్తులో ఉన్న వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన భార్య, ఆమె కుటుంబ సభ్యులకు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 29వ తేదీ రాత్రి మృతిచెందాడు. తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానం లేదని, మద్యం మత్తులో ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తండ్రి పెదగంగరాజు ఫిర్యాదులో పేర్కొన్నారు. పాల్వంచ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థిని అదృశ్యం

**తల్లాడ, మే 30, ప్రభాతవార్త**

డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పరీక్ష వ్రాయడం కోసం వెళ్ళి జాడ కనిపించకపోవడంతో తండ్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అన్నారుగూడెంకు చెందిన సుదా ఊహ ఖమ్మంలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతూ గురువారం పరీక్ష వ్రాయడం కోసం తండ్రి తన ద్విచక్ర వాహనంపై తల్లాడ బస్టాండ్‌లో బస్సు ఎక్కించగా ఆమె సాయంత్రం వరకు తిరిగి రాకపోవడం, ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై కొండలరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లారీ ఢీకొని యువకుడు మృతి

**లక్ష్మీదేవిపల్లి, మే 30 – ప్రభాతవార్త:**

బైక్‌పై వెళ్తున్న యువకుడిని వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టిన ఘటనలో అక్కడికక్కడే మృతి చెందాడు. పాల్వంచలోని గట్టాయిగూడెంకు చెందిన శెట్టి తరుణ్ (22) తన స్కూటీపై ఇల్లెందులో ఉన్న స్నేహితులను కలిసేందుకు బయల్దేరాడు. ఈ క్రమంలో అనిశెట్టిపల్లి గ్రామం సమీపంలో వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న లక్ష్మీదేవిపల్లి పోలీసులు అకనకడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాపునత చేస్తున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జిల్లాలలో ఏర్పాట్లను జూన్ 1లోపే పూర్తి చేయాలి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

జూన్ 4వ తేదీన నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా అన్ని జిల్లాలో ఏర్పాట్లను జూన్ 1 లోపే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో గురువారం హైదరాబాద్ నుండి ఈదనపు సీఈవోలు సర్ఫరాఅహ్మద్, లోకేష్‌కుమార్ డిప్యూటి సీఈవో, పోలీస్ అధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు(కలెక్టర్లు) ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌అహ్మద్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కేంద్రాలలో జిల్లా ఎన్నికల అధికారితో పాటు ఒక ఇంచార్జి అధికారిని నియమించాలని, గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, గుర్తించిన వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించాలన్నారు. ఇందుకు సరైన విధంగా తనిఖీ చేయాలని, కౌంటింగ్ కేంద్రంలోకి ఎలాంటి రికార్డెడ్ డివైస్‌లను అనుమతించవద్దని పేర్కొన్నారు. మీడియాకు మీడియా కేంద్రంలో ఎప్పటికప్పుడు రౌండ్ల వారిగా ఫలితాలు వెల్లడి చేసేలా అదనపు ఏఆర్వోలను నియమించాలని మీడియాతో పాటు ప్రజలకు తెలిసే విధంగా ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని వివిధ రకాల ఫారాలను సమర్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.



# కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేయాలి



పర్వతగిరి, మే 30, ప్రభాతవార్త

ఆరుగాలం ఎండనక,వాననక,చలనక రెక్కలు ముక్కలు చేసుకొని అనేక ఇతి బాధలను ఓర్చి పంటలు పండించే కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేసి పంట పెట్టుబడి సాయంతో పాటు పంట రుణాలు ఇప్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు డిమాండ్ చేశారు. చీగురువారం పర్వతగిరి మండల కేంద్రంలో కౌలు రైతు సంఘం మండల కమిటీ సమావేశం బానోతు మోహన్ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాబు తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని కోరారు.కౌలు రైతుల ఎడల గత బిఆర్ఎస్ ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడానికి నిరాకరించి తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు.జూన్ 11న మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జరుగు ధర్నాకు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో కొల్లూరి సమ్మయ్య, గడ్డం మల్లయ్య, పిడుగు కుమార్, బండి సారయ్య, గోపరాజు సంపత్, బానోతు కసన, ఎండి అప్జల్ తదితరులు పాల్గొన్నారు.

# కోయ్యగూడెం ఓసీని సందర్శించిన కేంద్ర పర్యావరణ బృందం



ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త30:

ఇల్లందు ఏరియా పరిధిలోని కేంద్ర పర్యావరణ పరిరక్షణ బృందం గురువారం సందర్శించారు.ఈ సందర్భంగ కోయ్యగూడెం ఓసీలో స్దానిక అధికారులు చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు.డంప్ యార్డులో మొక్కల పెంపకం,రాక్ టోవాల్,ఇటీసీ,ఎస్‌టీసీ,నీటిని శుద్ధి చేసే పద్దతిని పరిశీలించారు. అనంతరం వ్యూపాయింట్ నుంచి ఓసి పనితీరును గమనించారు.అనంతరం స్ధానికి జీఎం జాన్ ఆనంద్‌తోమాట్లాడుతూ,బొగ్గు ఉత్పత్తి రవాణ అంశాలను అడిగి తెలుసుకున్నారు. అయన వెంట శ్రీనివాసు, శివశంకర్, ధనుంజయ్, రాజు, రవికిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో ఇవ్వాలి

ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త30:

రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండచేశారు.ఈ సందర్భంగ వారు తహశీల్ధార్ రవికి వినతిపత్రాన్ని అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.500లబోన్, రైతుబంధు, రుణమాఫీ, కొత్త రుణాల మంజూరీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆవుల కిరన్, ధర్మయ్య, తులిష్యా, వెంకటేశ్వర్లు,ఈర్యా, రవి,లక్ష్మయ్య,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు సమస్యలపై సీతక్కకు వినతి

ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త30:

ఏజేన్సీ నియోజకవర్గమైన ఇల్లందు ప్రాంతంలో నెలకొన్న సమస్యలను మంత్రి సీతక్కకు ఎన్డీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవూనురి మధు గురువారం కలిసివిన్నవించారు.ఈ సందర్భంగ ఇల్లందు ప్రాంతంలో బొగ్గు గనుల ఏర్పాటు బొగ్గు ఉత్పత్తి త్వరితగతిన ప్రారంభించాలని,పోడుభూములకు పట్టాలు, బొడు,కొమరారంలను నూతన మండలాలుగా ఏర్పాటు,నిరుద్యోగులకు ఉపాదిఆవకాశాలు కలిపించే పనులు చేపట్టాలని,పేదల సమస్యలను పరిష్కరించలనిపక్కా ఇండ్లు,నిరుపేదలకు ఇండ్లసల్థాలు,నకిలి విత్తనాలను ఆరికట్టడం తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకోని వెళ్ళినట్లు తెలిపారు.ఈ సమస్యలుఅన్ని విన్న మంత్రి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

# జర్నలిస్టు తమ్మిశెట్టికి ఇల్లందు ప్రెస్‌క్లబ్ ఘన నివాళి

ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త30:

గత కొన్నేళ్ళుగా పత్రికా రంగంలో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు (45)ఆనారోగ్యంతో మృతిచెందారు.అయన మృతివార్త విన్న ప్రెస్‌క్లబ్ సభ్యులు తీవ్ర దిగ్ర్భాంతికి గురయ్యారు.కామేపల్లి మండలం,ఎర్రబోడు మణిక్యారం వడ్డెరగుంపులోని అయన స్వగృహంలో ఉన్న వెంకటేశ్వర్లు మృతదేహన్ని ఇల్లందు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జాతీయ ప్రెస్ కౌన్సిల్ సభ్యుడు గుర్రం రాజేష్ నేతృత్వంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు సందర్శించిపూలమాల వెసినివాళిలర్పించారు.వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సంతోష్,మాటేటి మధు,కొత్త వెంకటేశ్వర్లు, విజ్ఞన్,బండారి శేఖర్,సంపత్,రవి,తదితరులు ఉన్నారు.ఇదిఇలా ఉండగ పత్రికా రంగంలో అనేక ఏళ్ళుగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు మృతి ప్రజలకు తీరనులోటు అన్నారు. మృతిపట్ల ఇప్టూ రాష్ట కార్యదర్శి యాకుబ్‌షావలి సంతాపం వ్యక్తం చేశారు.

## ముగిసిన వేసవి క్రీడా శిక్షణా శిబిరం

రుద్రంపూర్, మే 30 – ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగిసింది. గత నెల 20వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ఈ శిక్షణా శిబిరాలు గురువారంతో ముగిశాయి. ఈసందర్భంగా రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. క్రీడా దుస్తులు అందించారు. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో ఈ ఏడాది వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా 18 సంవత్సరాలలో పు బాలబాలికలకు, ఉద్యోగుల పిల్లలకు ఈ శిభిరాలను నిర్వహించామన్నారు. చిన్నారులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, హానరబుల్ సెక్రటరీ శ్రావణ్‌కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ గట్టయ్య, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సాగర్, శ్రీనివాసరెడ్డి, అజ్మీరా మహేష్‌లు పాల్గొన్నారు.

## నిద్రమత్తులో ఇంటిపై నుంచి పడి వ్యక్తి మృతి

పాల్వంచ క్రై, మే 30– ప్రభాతవార్త:

మద్యం మత్తులో రాత్రి సమయంలో ఇంటి డాబాపై పడుకుందామని వెళ్లిన వ్యక్తి నిద్రమత్తులో కిందపడి మృతి చెందిన సంఘటన పాల్వంచ మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... చుంచుపల్లి మండలం కొమరం భీం కాలనీకి చెందిన సర్వయ్య అనే వ్యక్తి తన చెల్లి ఇంటికి పాల్వంచలోని లక్ష్మీదేవిపల్లికి వెళ్లాడు. అక్కడే రాత్రి ఉండటంతో భోజనం తర్వాత వారి పక్కిల్లు అయిన చిన్నప్ప ఇంటి స్లాబ్‌పైన నిద్రించడానికి వెళ్లాడు. తాగిన మైకంలో రాత్రి ఇంటిపైనుండి కింద పడిపోయాడు. రాత్రి 11 గంటల సమయంలో కుటుంబ సభ్యులు చూసి గాయాలపాలైన సర్వయ్యను పాల్వంచ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సర్వయ్య మృతి చెందాడు. పాల్వంచ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# చౌడారం కస్తూర్బా విద్యాలయంలో ఖాళీసీట్లకు దరఖాస్తుల ఆహ్వానం



జనగామ టౌన్, మే 30 ప్రభాతవార్త

జనగామ మండలం చౌడారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థినిలనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ డి.రాణి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా స్పెషల్ ఆఫీసర్ డి.రాణి మాట్లాడుతూ చౌడారంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2024-25 సంవత్సరానికి గాను 6వ తరగతిలో 40సీట్లు, ఇంటర్మీడియట్ ఎంపీసీలో 40సీట్లు, బైపీసీలో -40సీట్లు అందుబాటులో ఉన్నాయని, వాటికొరకు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పాఠశాలలో ఉచిత యూనిఫాం, పుస్తకాలు, నోట్‌బుక్స్, డిజిటల్ విద్యబోధన అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, నాణ్యత కలిగిన భోజనం, కంప్యూటర్ విద్య, ఒకేషనల్ స్కిల్స్‌నేర్పడం వంటి సదుపాయాలు కలవని తెలిపారు. అలాగే ఈసంవత్సరం పదవ తరగతి ఫలితాలలో 10జీపీఏ ఎం.శ్రావణి, 9.8, 9.7, 9.5, 9జీపీఏ 14మందికి రావడం జరిగిందని తెలియచేశారు. మరిన్ని వివరాలకు 9010931250 లేదా 8985027380 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

# మెరిట్‌స్కాలర్‌షిప్‌కు ధర్మకంచ విద్యార్థిని సంయుక్త ఎంపిక



జనగామ టౌన్, మే 30 ప్రభాతవార్త :

2023-24సంవత్సరానికి గాను నిర్వహించిన జాతీయ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ధర్మకంచ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికయ్యారు. ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మారబోయిన సంయుక్త ఈ స్కాలర్షిప్‌కు ఎంపికైందనిపాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థిని సంయుక్తకు సంవత్సరానికి రూ.12వేల చొప్పున నాలుగు సంత్సరాలు ఉపకార వేతనం అందచేయబడుతుందని తెలిపారు. ఈ పరీక్షకు సిద్ధంచేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈసంవత్సరం పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించడమే కాకుండా జాతీయ మెరిట్ ఉపకార వేతనంకు ఎంపిక కావడం పాఠశాల పనితీరుకు నిదర్శనం అని అందువల్ల మరింత ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలలోచేరి మంచి ఫలితాలు సాధించాలని తెలియచేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ సభ్యులు అభినందనలు తెలియచేశారు.

## స్నేహితురాలుకు ఆర్థికసాయం

పాలకుర్తి, మే 30 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంకు చెందిన 2004-05టెనన్త బ్యాచ్ స్నేహితురాలు మారోజు శ్వేత తండ్రి ఆరేళ్లక్రితం మరణించాడని,అ లాగే ఒకనెల క్రిత శ్వేత భర్త ఆకస్మికంగా మరణించడంతో ఆ కుటుంబం ఆర్థికంగా బాధపడుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న శ్వేతతో చదువుకున్న తోటి స్నేహితులు వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి స్నేహితురాలు కుటుంబానికి చేయూత అందించేందుకు గాను శ్వేత కుమార్తెపై రూ.40వేలు ఫిక్స్డ్ డిపాజిట్‌చేసి పాసుపుస్తకాన్ని శ్వేతకు అందచేశారు. ఈకార్యక్రమంలోరాపాక అనిల్‌కుమార్, గాదెపాక కిరణ్‌కుమార్, ఆంజనేయులు, వడ్లకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పనులను వేగంగా చేపట్టాలి

## -కలెక్టర్ సిక్తా పట్నాయక్

పరకాల, ప్రభాతవార్త

విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.గురువారం పరకాల మండలంలోని కామారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, పరకాల పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వ నిధులు కేటాయించడం జరిగిందని,పాఠశాలల పున:ప్రారంభమయ్యేలోపు పనులను పూర్తి చేయాలని తెలిపారు.పాఠశాలల్లో తాగునీరు వసతి, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.పనులను త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు.ప్రహరీ ఉన్న పాఠశాలల్లో మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల



ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటనారాయణ,ఆర్డీవో అధికారి డాక్టర్ కె.నారాయణ, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ ఏ.వీ.భాస్కర్, మున్సిపల్ కమీషనర్ నరసింహ, మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, ఐకేపీ ఏపిఎం క్రాంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.ఓ.ఏలు టి.యల్.యఫ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తాలేని స్పెషల్ ఆఫీసర్లు..!

మొదటి పేజి తరువాయి :

ఈ ఏడాది జనవరి 31వ తేదీతో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. ఫిబ్రవరిలో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. వివిధ శాఖలకు చెందిన వారిని స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం నియమించింది. వారిలో కొందరికి గ్రామపాలనపై ఎలాంటి అవగాహన లేక పంచాయతీల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది వారికి గ్రామ పాలన, నిధుల విషయంలో స్పష్టత లేకపోవడంతో గ్రామపాలన పడకేసింది. దీంతో గ్రామపంచాయతీల ఖాతాలు ఖాళీ అయ్యాయి. కనీసం కరెంట్ బిల్లులు, బోరు మరమ్మతులు, ట్రాక్టర్లకు డీజిల్ కొనలేని పరిస్థితులు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్నాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి గ్రామపాలన వెళ్లింది. వారికి నిధులు, విధులపై స్పష్టత లేక రావడం, పోవడం తప్ప ప్రత్యేకాధికారులు చేసిందేమి లేక కార్యదర్శులకే పనిభారమౌతోంది. ఆర్థికపరమైన సమస్య వచ్చినప్పుడు స్పెషల్ ఆఫీసర్లు చేతులెత్తేయడంతో అప్పులుచేసి మరీ కనీస అవసరాలు తీర్చేందుకు పంచాయతీ కార్యదర్శులు నానా తంటాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి గ్రామపాలనను కొనసాగిస్తున్నారు. గ్రామ సిబ్బందికి నెలల కొద్దీ జీతాలు రాకపోవడంతో సొంతంగా డబ్బులు ఇచ్చి ప్రభుత్వం నుంచి వచ్చి నప్పుడు తీసుకునే పరిస్థితి నెలకొన్నదని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థికభారం పంచాయతీ కార్యదర్శులపై పడో తుందని, ప్రభుత్వం సమయానికి నిధులు మంజూరు చేయాలని కోరు తున్నారు.

**- సమయానికి నిధులు రాక..:**

15వ ఆర్థికసంఘం, స్టేట్ ఫైనాన్స్ ఇచ్చే నిధులు, పన్నుల వసూళ్లు పంచాయతీలకు ముఖ్యమైన ఆర్థిక వనరులు, చాలా కాలంగా ఎస్ఎఫ్సీ (స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్) నిదులు రావడంలేదు. కేంద్ర ప్రభుత్వం నేరుగా జనాభాకు అనుగుణంగా పంచాయతీకి ఇచ్చే నిధులు ప్రత్యేకపాలన ప్రారంభమైనప్పటి నుంచి రావడం లేదు. పన్నువసూళ్లు అవుతున్నా ఖర్చులు పెరగడంతో మెయింటనెన్స్ తప్ప మిగులు ఏమీ ఉండడం లేదు. ఇక మాకేం సంబంధంలేదన్నట్లుగా స్పెషల్ ఆఫీసర్లు కనీసం పంచాయతీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక పనిభారం పడుతుంది. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేస్తే ఉత్సాహంగా పనిచేసుకుంటామని కార్యదర్శులు అంటున్నారు.

# సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు కృషి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

## -మహాముత్తారం మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

మహాముత్తారం, ప్రభాతవార్త

సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మరమ్మతులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మహాముత్తారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శిధిలా వస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయడంతో పాటు నాణ్యమైన విద్యాబోదన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ముందుగా మహాముత్తారం మండలం కోనంపేట గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో 3.94 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మతులను, కొత్త ముత్తారం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో 3.84 లక్షలతో చేపట్టిన పనులు, మహాముత్తారం గ్రామంలోని కెజిబివి పాఠశాలలో 6.30 లక్షలతో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను జూన్ 5వ తేది వరకు పూర్తిచేయాలని ఆదేశించారు. ముందస్తుగా 25 శాతం నిధులు మంజూరు చేశామని, చేపట్టిన పనులక నిధులు సరిపోకుంటే ప్రతిపాదనలు పంపాలని, అదనపు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. పాఠశాలలు పునఃప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను



యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని వివో లను ఆదేశించారు. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమానాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చోరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మహాముత్తారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మిస్తున్న డాక్టర్ క్వాటర్స్ ను సందర్శించి ఆగస్టు 15 లోపు భవన నిర్మాణం పూర్తి అవ్వాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం మహాముత్తారం లో గల రైతు వేదికలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి మరియు పనులు పూర్తి చేసే గడువును మండలంలోని ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్లు, కాంట్రాక్టు పనులు చేపట్టి చేపట్టిన వివోలతో సమీక్ష నిర్వహించి పెండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ద ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలల ప్రారంభం అయ్యే నాటికి వారం రోజుల ముందే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మహాముత్తారం మండలంలో మొత్తం 30 పాఠశాలలకు గాను 1.60 లక్షల డెబ్బై వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు రైతు వేదిక ప్రాంగణంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా కుట్టించిన స్కూల్ యూనిఫామ్స్ ధరించిన చిన్నారులు జిల్లా కలెక్టర్ పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్బంగా స్కూల్ యూనిఫామ్స్ ధరించిన చిన్నారులు జిల్లా కలెక్టర్ కు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్బంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టిన మహిళలను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఓ నరేష్, సెక్టోరియల్ అధికారి కిషన్ రావు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయితీ రాజ్ డిఈ శేషగిరిరావు, ఏఈ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## బడిబాట కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, ప్రభాతవార్త



జూన్ 3నుండి 19వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు విద్యా సంవత్సర ప్రారంభంలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు దిశానిర్దేశం చేశారు. రానున్న విద్యాసంవత్సరంలో ఉనన డ్రాప్‌ఔట్స్ లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో బడిఈడు పిల్లలను బడిలో చేర్పించుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు సంబందిత లైన్ అధికారులు పాఠశాలల్లో అడ్మిషన్‌లు పెంచేలా ప్రతిపాధనలు తయారుచేయాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలను సాదించేందుకు దిశానిర్దేశం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా సంబందిత శాఖల అధికారులు జిల్లాను విద్యలో ప్రగతి సాదించేందుకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ లేనిన్‌వత్సవ్‌టోప్పో, డిప్యూటి సీఈవో నర్మద, ఆయాశాఖల అధికారులు వరలక్ష్మి, హరిప్రసాద్, ఎర్రయ్య, రామా రావు, బాలరాజు, నర్సింహ స్వామి, డియంహెచ్‌వో కళావతిబాయి, శ్రీనివాస్, రమేష్, విజయ కుమారి, నళిని, జయశ్రీ, మున్సిపల్ డిఈ ఉపేందర్, మెప్మా విజయ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను

# ఘనంగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, ప్రభాతవార్త



జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్, శాసన మండలి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల సంఘం సూచనల మేరకు ఆవిర్భావ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా వేడుకల్లో కోడ్ ఉల్లంఘన కాకుండా చూడాలని, ఆవిర్భావ వేడుకల్లో ఉద్యమకారుల త్యాగాలు స్మరించు కోవాలన్నారు. జిల్లాలో గ్రామపంచాయతీల నుండి జిల్లాపరిషత్ కార్యా లయాలు అలాగే అన్ని మున్సిపాలిటిలలో వేడుకలు నిబందనల మేరకు జరుపు కోవాలని అధికారులను ఆదేశశించారు. అదేవిధంగా కలెక్టరేట్ ఆవరణలో ఉదయం 9గంటలకు వేడుకలు నిర్వహించాలని ఈ వేడుకల్లో శకటాలు, స్టాల్స్ వంటివి చేపట్టరాదని ఎక్కడ కూడా ఫ్లాగ్‌కోడ్ 2002 ననుసరించి ఫ్లాస్టింగ్ జెండాలు ఆవిష్కరణలో చేపట్టరాదన్నారు. ఈ సమీ క్షలో అధనపు ఎస్పి చెన్నయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ది పనుల పరిశీలన

## అడిషనల్ కలెక్టర్

నెల్లికుదురు, మే 30, ప్రభాతవార్త

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల అభివృద్ధి పనులను అడిషనల్ కలెక్టర్ లెనిల్ వత్సల్ టొప్పో గురువారం మండలంలోని మునిగలవీడు, రావి రాల, పార్వతమ్మగూడెంలతోపాటు నెల్లికుదురు గ్రామపంచాయతీలను సంద ర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను అయా పాఠశాలల ఎచ్‌ఎంలను అడిగి తెలుసుకుని, పాఠశాలలు పున:రుద్దరణలోపు అభివృద్ధి పనులు పూర్తి చేసె దిశలో పనిచేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలరాజు, అర్‌ఎండ్‌బి ఏఈలతో పాటు అయా గ్రామాల పంచా యతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ ప్రతిష్టను దిగజారిస్తే సహించేది లేదు

**- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

*వరంగల్ క్రైమ్, మే 30, ప్రభాతవార్త :*

పోలీస్ విభాగం కీర్తి ప్రతిష్టలను దిగజార్చే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనరేట్ కారానయలయములో గురువారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డిసిపిలు, అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా శాంతి భద్రతలకు సంబంధించి పలుఅంశాలపై అధికారులతో చర్చించడంతో పాటు, వచ్చే నెల 4వ తారీఖున ఏనమాముల మార్కెట్‌లో నిర్వహబడే పార్లమెంట్ ఎన్నికల సంబంధించి ఓట్ల లెక్కింపు సజావు నిర్వహించేందుకుగా తీసుకోవాల్సిన పోలీస్ బందోబస్తుతో పాటు ఎన్నికల కోడ్ ఉల్లంఘలకు పాల్పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో ముచ్చటించడంతో పాటు, చేపట్టాల్సి ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేసారు. అదే విధంగా జూన్ 9వ తేదిన నిర్వహించబడే గ్రూప్ పరీక్షలను సజావు నిర్వహించేందుకుగాను పోలీస్ పరంగా తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషన్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగితెలుసుకున్నారు. వర్షకాలం సమీపిస్తున్న వేళ రైతులు నకిలి విత్తనాల బారీన పడకుండా స్థానిక పోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగా నకిలీ విత్తనాల విక్రయమాలకు పాల్పడేవరిపై కఠినంగా వ్యవ హరించాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులకు ఈ సమావేశంలో సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ అధికారులన ఉద్యేశిస్తూ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించే ప్రతి పోలీస్ అధికారి నీతినిజాయితీతో విధులు నిర్వహించాల్సి వుంటుందని, ప్రతి ఒక్కరు సమయాపాలన పాటిస్తూ



నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ వారి ఫిర్యాదులను పరిష్కరించే దిశగా అధికారులు విధులు నిర్వహించాలని, ప్రజలలు పోలీసులపై ఉన్న నమ్మకాలనికి తగ్గట్లుగానే సాధరణ ప్రజలకు సరైన న్యాయం అందించడం ద్వారా పోలీసు వ్యవస్థకు సమాజంలో పేరు ప్రతిష్టలు, గౌరవం పెరుగుతాయని, అలాగే నకిలీ విత్తనాల నియంత్రణకై పోలీసులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, రైతులకు నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత మనపై వుందని. శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వున్న ప్రజలు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, మీ ఫిర్యాదుపై సరైయిన న్యాయం చరగని పక్షంలో మాత్రమే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయాలని, ముఖ్యంగా పోలీస్ కమిషనర్ ఎవ్వైనా ఫిర్యాదు చేయాలనుకునేవారు ఫిర్యాదుదారులు 8712685070 వాట్సప్ నెంబర్‌కు మీ ఫిర్యాదులను పోస్ట్ చేయడం ద్వారా ఫిర్యాదులపై తగుచర్యలు తీసకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. సమావేశ అనంతరం పార్లమెంట్, ఉప ఎమ్మెల్సీ ఎన్నికలను సజావు నిర్వహించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదు గా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో డిసిపిలు అబ్దుల్ బారీ, రవీందర్, ఏఎస్పీ అంకిత్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్ కుమార్‌తో పాటు ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్‌లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# గో అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలి**

**- ఆదిత్య సాయి బజరంగ్ దళ్ సురక్షా ప్రముఖ్**

*వరంగల్ క్రైమ్, మే 30, ప్రభాతవార్త :*

గోవధ నిషేధ చట్టాన్ని, రాష్ట్ర వ్యాప్తంగా కచ్చితంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ గోరక్ష రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గురువారం హనుమకొండ సేబేదారి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ, సత్యనారాయణ రెడ్డికి బజరంగ్ధళ్ సురక్షా ప్రముఖ్, కొల్లూరి ఆదిత్య సాయి గోవులను కాపాడాలి, గోవధ నియంత్రించాలి, లారీలు, డీసీఎంలలో, క్లోజ్డ్ కంటైనర్స్ ద్వారా జరిగే గోవుల అక్రమ రవాణాపై తగిన చర్యలు తీసుకోవాలని చెక్ పోస్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు గురువారం ఉదయం ఒక విజ్ఞాపన పత్రాన్ని వారికి అందజేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కాలంగా జిల్లాలో గోవుల అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతుందని, గోవధ నిషేధ చట్టమున్నా అక్రమ రవాణా దారులు ఏమాత్రం భయపడకుండా ఆవులను, గేదెలను అక్రమంగా రవాణా చేస్తూ దారుణంగా, కిరాతకంగా వధిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. సకల దేవతల స్వరూపం గోమాత వేద కాలం నుండి గోవును ఆరాధ్య దేవతగా భావిస్తున్నాము. మెజారిటీ ప్రజలైన హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వరంగల్ మహానగరంలో పలు చోట్ల మాంసం వ్యాపారులు మరికొందరు ఆవులను, లేగదూడలను వధించి బహిరంగ ప్రదేశాలలో రోడ్ల పక్కకు, హిందూ జన సంచార ప్రదేశాలలో విక్రయించు చున్నారు అని తెలియ జేశారు. ఆవులతో పాటు ఆరోగ్య కరంగా ఉన్న ఎద్దులు, దున్నలు గేదలు లేక దూడలను వధిస్తున్నారు అని ఆరోగ్య కరమైన పశువులను వధించ



కూడదని గోవధ నిషేధ చట్టం 1977 చెబుతుందని అన్నారు. కాబట్టి పోలీసులు తగిన విధంగా స్పందించి చట్టాన్ని అమలు చేసి గోవధరణకు కారణమవుతున్న వారిని కఠినంగా శిక్షించి గోసం తతిని కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మహానగరంలోని గోవధ కేంద్రా లలో మరియు ఇండ్లల్లో తేలగదూడలు ఆవులు, ఎద్దులను వధించడానికి సిద్ధంగా ఉన్నారు. వాటిని ఏకకాలంలో తనిఖీఉ చేసి పట్టుకొని గోవులను రక్షించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోవధ నిషేధ చట్టం ప్రకారం గోవులను రక్షించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియోడల విశ్వహిందూ పరిషత్ బజరంగ్ధళ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోరక్ష ప్రముఖ్ నంగునూరు నాగరాజు, నల్లెల వెంకటేశ్వర్లు, దుర్గా వాహిని విభాగ్ సంయోజిక సంతోషం నాగమణి, సాహసంయోజిక చిగుమల్ల మౌనిక, ధర్మాచార్య ప్రముఖ్ గూడూరు రాకేష్, బజరంగ్ దళ్ సంయోజక్ బొజ్జం సిద్దు తేజ, భవాని నగర్ ప్రకండ అధ్యక్షులు శ్రీపతి శ్రీకాంత్ గౌడ్, మఠ మందిర్ ప్రముఖ్ అనుమాండ్ల శివ కృష్ణ, బజరంగ్ దళ్ న్యూశాయంపేట సంయోజక్ పొనుగంటి ప్రవీణ్, బైరిశెట్టి రాజేష్, శ్రీరామ్ రోహిత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఓట్ల లెక్కింపును

# సజావుగా నిర్వహించాలి

**- కౌంటింగ్ శిక్షణా తీరును పరిశీలించిన కలెక్టర్**

**- రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

లోక్‌సభ ఓట్ల లెక్కింపును సజావుగా నిర్వహించాలిని వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి/వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. 15-వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో జూన్ 4న జరుగనున్న కౌంటింగ్ నేపద్యంలో ఎల్‌బి కళాశాలలో కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అబ్జర్వర్లు, అసిస్టెంటులకు ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రాన్ని గురువారం కలెక్టర్ పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించే కౌంటింగ్‌లో ప్రతిఒక్కరూ నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మైక్రో అబ్జర్వర్లతో పాటు ప్రతి ఒక్క కౌంటింగ్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అబ్జర్వర్లు, అసిస్టెంట్‌లు సూపర్‌వైజర్లు కీలక పాత్ర పోషించాలని, మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రముఖంగా వ్యవహరిస్తారని, కౌంటింగ్ నిర్వహించే ర ఓజు ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లోని కౌంటింగ్ కేంద్రానికి ఉ॥5 గంలకే ఖచ్చితంగా చేరుకోవాలన్నారు. శిక్షణలో భాగంగా మాస్టర్ ట్రైనర్లు కౌంటింగ్‌కు సంబంధించి ఇటిపిబిఎస్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్, కంట్రోల్ యూనిట్లలోని ఓట్ల కౌంటింగ్, వివిపాట్ స్లిప్పులు కౌంటింగ్ విధి విధానాలను వివరించి కౌంటింగ్ సిబ్బంది నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవ హరించాలని, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం ఖచ్చితంగా అను సరించాల్సిన నిబంధనలు గురించి కూలంకషంగా వివరించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యా రాణి, డిఆర్‌ఓ శ్రీనివాస్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి బాలకృష్ణ, తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.






# ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓట్ల లెక్కింపును నిర్వహించాలి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జూన్ 4 వ తేదిన జరుగనున్న పార్లమెంట్ ఓట్లు లెక్కింపులు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా నిక్కచ్చిగా చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో కౌంటింగ్ సూపర్వ్యాజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్సర్వర్లకు కౌంటింగ్ ప్రక్రియ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 317 పోలింగ్ కేంద్రాల వారిగా ఓట్లు లెక్కింపు చేసేందుకు 18 రౌండ్లు ఉంటాయని, ఇందుకొరకు 18 టేబుల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్ పర్యవేక్షణక ఒక మైక్రో అబ్జర్వ్ ను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. విధులు కేటాయించి సిబ్బంది 4వ తేదిన ఉదయం 6 గంటలకు వరంగల్ లోని కౌంటింగ్ కేంద్రానికి చేరు కోవాలని ఆయన సూచించారు. విధులు కేటాయించిన సిబ్బందికి ఎలాంటి మినహాయింపు లేదని తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని, హాజరుకాని పక్షంలో ఎన్నికల సంఘం నియమ నిబంధనలు మేరకు విధుల నుండి తొలగించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. కంట్రోల్ యూనిట్ 17 సి ప్రకారం నమోదు చేయాలని ఆయన సూచించారు. వరంగల్ నియోజకవర్గంలో 42 మంది అభ్యర్థులు పోటిలో ఉన్నారని నోటా తో కలిపి మొత్తం 43 కాలలను జాగ్రతగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ అనుది చాలా ప్రతిష్టాత్మకమైనదని ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని, ఏదేని వ్యత్యాసం వస్తే ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ర్యాన్డంగా 5 వివి ప్యాట్స్ లెక్కింపు చేయడ జరుగుతుందని ఆయన సూచించారు. వివి ప్యాట్స్ లెక్కింపు చేయడం జరుగుతుందని ఆయన సూచించారు. వివి ప్యాట్ స్లిప్పులు కౌంటింగ్ చేసేందుకు ప్రత్యేకంగా లెక్కింపు బూత్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి రౌండ్ మైక్రో అబ్జర్వర్ తో పాటు కౌంటింగ్ చేసేందుకు ప్రత్యేకంగా లెక్కింపు బూత్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి రౌండ్ మైక్రో అబ్జర్వర్ తో పాటు కౌంటింగ్ ఏజెంట్ సంతకాలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఏదైనా సమస్య వస్తే ఈసిఐఎల్ ఇంజనీర్ ను కాని సహాయ రిటర్నింగ్ అధికారిని కాని తెలియజేయాలని ఆయన సూచించారు. లెక్కింపు కేంద్రంలోకి సెల్ ఫోన్స్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో మంగీలాల్, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రోబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తుల నుండి విత్తనాలు కొనుగోలు చేయవద్దు

**-వ్యవసాయ విస్తరణాధికారిణీ శిరీష**

*మల్హర్‌రావు, మే 30, ప్రభాతవార్త*



మండలకేంద్ర వైన తాడిచర్ల గ్రామంలో గురువారం ఉదయం వ్యవసాయ విస్తరాణా ధికారిణీ శిరీష ప్రజలకు వితకతనాల కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శిరీష మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమిత పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసే సమయంలో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, గ్రామాలలో తిరుగుతూ తక్కువ ధర అంటూ విత్తనాలు అంటగట్టే దళారులను నమ్మవద్దని రైతులకు సూచించారు. లూజు, చిరిగిన ప్యాకెట్లలోని విత్తనాలను కొనుగోలు చేయవద్దని అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎట్టి పరిస్థితుల్లో ఎక్కువ ధర చెల్లించవద్దని, విత్తనాల కొనుగోలు విషయంలో ఏదైనా సమస్య ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని శిరీష రైతులకు సూచించారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలి



**జనగామ టౌన్, మే 30 ప్రభాతవార్త :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ సీతారాంలతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పోలీసు పరేడ్ నిర్వహించాలని, అలాగే బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటుచేయాలని, ఉదయం 9గంటలకు కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. మండలాల్లో గ్రామాల్లో మున్సిపల్ ఇతర కార్యాలయాల్లో ఉదయం 9గంటల లోపు జెండాను ఆవిష్కరించాలని సూచించారు. ప్లాస్టిక్ జెండాలను ఉపయోగించకూడదన్నారు. వేడుకలకు సంబంధించి మౌళిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, ఫైర్ తదితరులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ వేడుకలను ఘనంగా, పకడ్బంధీగా నిర్వహించేందుకు తగుజాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు.

**- జూన్ 1నుంచి అందుబాటులోకి గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్‌టికెట్లు..:**

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ 563గ్రూప్-1 పోస్టులకు గాను జూన్ 9న ఉదయం 10.30గంటల నుంచి ఒంటిగంట వరకు ఈ ప్రిలిమ్స్ పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 3697మంది అభ్యర్థులు 14పరీక్షా కేంద్రాల్లో ఈ గ్రూప్-1పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్‌లు 14, డిపార్ట్మెంటల్ అధికారులు 14, అబ్జర్వర్‌లు 14, ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు నలుగురు, రూట్ అధికారులు ఐదుగురిని నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి మౌళిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయానికి 144సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. వందశాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఆర్‌టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలని, పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్ష హాల్‌లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్‌పై ఇన్విజిలేటర్‌లు పరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్‌లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ ఎస్కార్ట్‌తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.

**- అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ కీలక సూచనలు..:**

జూన్ 1న మధ్యాహ్నం 2గంటల నుంచి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష హాల్‌టికెట్లు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి టీజీపీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షార్థులు హాల్‌టికెట్‌ను ఏ4సైజ్ పేపర్‌లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్‌టికెట్‌పై అభ్యర్థులు తమ తాజా పాస్‌పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్‌లోడ్ చేసిన హాల్‌టికెట్‌పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపాల్ అటెస్ట్‌తో మూడుపాస్‌పోర్టు ఫోటోలతో పాటు వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్‌కు అందించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, ఉదయం 9గంటల నుంచే పరీక్ష హాల్లోకి అనుమతిస్తామని, 9.30గంటలకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రారంభమవుతుందని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే 10గంటలకు గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, ఆభరణాలు ధరించరాదని సూచించారు. మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్‌సెంటర్ 9866011608నంబరులో సంప్రదించాలని, నిపుణులు అందించే సలహాలు, సూచనలచే వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

**-ఈ-ఆఫీస్ పోర్టల్‌లోకి అన్నిశాఖల వివరాల నమోదు..:**

ఐడీఓసి పరిపాలన విభాగానికి సంబంధించి కలెక్టర్ సమావేశంలో మాట్లాడారు. సమీకృత కలెక్టరేట్‌లోని అన్నిశాఖల ప్రతి ఒక్కస్టాక్ వివరాలు, స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే ఇన్వెంటరీ మేనేజ్మెంట్‌లో భాగంగా ప్రతీ ఒక్కఫైల్‌ను ఈ-ఆఫీస్ పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ పరిసరాల్లో పచ్చదనం పెంపునకు మొక్కలను నాటాలని, పరిశుభ్రత పాటించాలని అన్నారు. నిర్వహణకు సంబంధించి ఏవైనా మరమ్మతులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని కలెక్టర్ సూచించారు.

### జూన్ 1నుంచి గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్‌టికెట్‌లు

### 3వ తేదీనుంచి 19వరకు బడిబాట

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

**-జూన్ 3నుంచి 19వరకు బడిబాట కార్యక్రమం..:**

బడిబాట ఏర్పాట్లకు సంబంధించిన వాటిపై కలెక్టర్ సమీక్షలో మాట్లాడారు. జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం కానున్నందున జూన్3 నుంచి 19వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోటుపుస్తకాలు, టెక్స్ బుక్కులు, యూనిఫాంలు తదితర వాటిని అందచేయనున్నట్లు పేర్కొన్నారు. మండలస్థాయిలో మహిళా సమాఖ్యలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో బడిబయట చిన్నారులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రధానంగా బాలికల చదువును బలోపేతం చేసేందుకు గాను మహిళా సమాఖ్యలచే వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీల్లో ఐదేళ్లు పూర్తయిన చిన్నారులను ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చేర్పించాలన్నారు. హాస్టల్ వార్డెన్‌లు, ఎంఈఓలు ఎంతో బాధ్యతగా ఇంటింటికి వెళ్లి బడిబయట పిల్లలను గుర్తించి అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని ఆదేశించారు. జూన్ 10లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను వేగవంతం చేసి పూరినతచేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలను సందర్శించి శానిటేషన్, తాగునీరు వంటి వాటిని పర్యవేక్షించాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుకరావాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న, జడ్పీ సీఈఓ అనిల్‌కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఇంటర్మీడియట్ పరీక్షలకు 85మంది విద్యార్థుల గైర్హాజరు

## డీఐఈవో ఆంజనేయరాజు



**జనగామ టౌన్, మే 30 ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయసంవత్సరం అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఐదవరోజైన గురువారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షల్లో మొత్తం 85మంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో ఆంజనేయరాజు తెలిపారు. ఈసందర్భంగా డీఐఈవో ఆంజనేయరాజు మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కాగా, గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 731మంది హాజరు కావాల్సి ఉండగా 41మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 690మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు హాజరు కావాల్సిన మొత్తం విద్యార్థులు 339మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 24మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 315మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 366మంది విద్యార్థులకు గాను 14మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 352మంది హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 137మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 6మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 131మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. గురువారం ఉదయం జరిగిన ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 1,070మంది విద్యార్థులకు గాను 65మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 1,005మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 503మంది విద్యార్థులకు గాను 20మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 483మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు డీఐఈఓ తెలియచేశారు.

# అంగరంగవైభవంగా వేణుగోపాలస్వామి తిరుకళ్యాణం

**రఘునాథపల్లి, మే 30 ప్రభాతవార్త :** కోర్కెలు తీర్చే స్వామిగా ఎంతో ప్రసిద్దిగాంచిన శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం గురువారం అంగరంగవైభవంగా జరిగింది. రఘునాథపల్లి మండలం కొమ్మల గ్రామంలో ఆలయ అర్చకులు అనిల్‌బాబు నేపథ్యంలో పూజారులు వేదమంత్రాలతో కళ్యాణాన్ని జరిపారు. కళ్యాణ వేడుకలు గ్రామస్తులతోపాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి ఎంతో విశిష్టత ఉన్నదని, ప్రతీ ఏడాది మూడురోజులపాటు ఇక్కడ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారని, కళ్యాణం సందర్భంగా అశేష భక్తజనం హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు గోపాల బాబు, మాజీసర్పంచ్‌లు సుల్తాన్ నరసింహారెడ్డి, వల్లాల అశోక్, వల్లాల ఉపేందర్, పెంట సుమన్, ఉపేందర్, తాటికొండ వెంకటేశ్ యాదవ్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కురుమ గొంగడికి యునెస్కో గుర్తింపుపై హర్షం

**పాలకుర్తి, మే 30 ప్రభాతవార్త :** తెలుగురాష్ట్రాల్లో కురుమల సామాజిక వర్గానికి సాంప్రదాయ వస్త్రంగా వస్తున్న గొంగడిని యునెస్కో గుర్తిస్తు బుధవారం ఆదేశాలు జారీచేసింది. ఈసందర్భంగా కురుమ యువచైతన్య సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేర్ని ఉషారవి కురుమ రఘునాథపల్లి ఎంపీటీసీ కురుమ సంఘం నాయకులు, తదితరులు హర్షం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 47విశిష్ట చేనేత సాంప్రదాయ వస్త్రాలు ఉన్నట్లు గుర్తించింది. చలికాలంలో వెచ్చగాను, ఎండాకాలంలో చల్లగాను, వర్షాకాలంలో మనిషిని తడవకుండా ఉండడం తదితర కారణాలతో గొంగడికి ఇందులో ప్రత్యేకస్థానాన్ని ఇస్తున్నట్లు యునెస్కో ప్రతినిధులు తెలిపారు.



# మరమ్మతుకు నోచని వాటర్ ట్యాంక్..!

## - ధ్వంసమైన మెట్లు



**తరిగొప్పుల, మే 30 ప్రభాతవార్త :** తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక మార్కండేయ స్వామి దేవాలయం వద్ద ఉన్న ఓవర్‌హెడ్ వాటర్‌ట్యాంక్ మరమ్మతుకు నోచక శిథిలదశకు చేరుకుంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో 25సంవత్సరాల క్రిత ట్యాంక్ నిర్మాణం జరిగింది. ప్రస్తుతం దీని ద్వారానే ప్రజలందరికి మిషన్‌భగీరథ మంచినీరు అందుతుంది. కాగా, వాటర్ ట్యాంక్ పైకి వెళ్లేందుకు ఏర్పాటుచేసిన మెట్లు, రెయిలింగ్ పూర్తిగా దెబ్బతింది. దీంతో పైకివెళ్లి వాటర్‌ట్యాంక్ శుభ్రం చేయడానికి వీలు లేకుండా ఉంది. దీంతో చాలా రోజులుగా శుభ్రం చేయకపోతే ట్యాంక్‌లోని నీరు కలుషితమై నీటితో ఏదైనా ప్రమాదం జరిగితే భారీనష్టం ఏర్పడుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈవిషయమై వాటర్‌ట్యాంక్‌కు త్వరితగతిన మరమ్మతులు నిర్వహించి ట్యాంక్‌ను శుభ్రంచేసి తద్వారా మంచినీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.కాగా, ఈవిషయమై మిషన్‌భగీరథ ఏఈ నాగరాజును వివరణ కోరగా త్వరలోనే మరమ్మతు పనులు చేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలియచేశారు.

# ప్రజా ఉద్యమాలతోనే పేదల రాజ్యం

నర్సంపేట, మే 30, ప్రభాతవార్త

ప్రజా ఉద్యమాలతోనే పేదల రాజ్యం సాధ్యమవుతుందని సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ అన్నారు. గురువవారం నర్సంపేట డివిజన్‌లోని మహేశ్వరం గ్రామంలో అమరవీరుల ప్రాంగణంలో వరంగల్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. ఈ శిక్షణ తరగతులకు సిపిఐఎంఎల్ మాస్‌లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్రసూరి అధ్యక్షతన వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ మాట్లాడుతూ గత 50 ఏళ్ళుగా పేదల రాజ్యం కోసం వివిధ రకాలుగా పోరాటం చేస్తూను ఉన్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీలుగా ఎన్నికల్లో పోటీ చేశామని అవి రాజ్యాధికారం సాధించేందుకు ఉపయోగపడలేదన్నారు. ఈ దేశంలో ఈ దేశంలో రైతులు పండించిన పంటలకు రైతులు ధర నిర్ణయించే పరిస్థితి లేదన్నారు. ప్రజల కోసం ఢిల్లీ రైతులు చేసిన



ఆందోళన అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. పేద ప్రజలకు ఒకటియు అధికారంలోకి వచ్చింది చైనా, రష్యాలో చూస్తామన్నారు. దేశములో నిరుద్యోగం పెరిగిందని డిగ్రీలు చేసిన వారికి ఉపాధి కల్పించే పరిస్థితి నెలకొందన్నారు. పేద ప్రజల రాజ్యం కోసం విప్లవ కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో 50 ఏళ్ళుగా అడవుల బాట పట్టి పోరాటం చేసామన్నారు. పల్లెల్లో ఉపాధి కల్పనకు ఉపాధిహామి పథకాన్ని తెచ్చారని దాంతో పేదల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. పట్టణాల్లో పనిచేసే సుతరి, ఉప్పరి, పెయింగ్ బట్టలు షాపుల్లో పనిచేసే గుమస్తాలకు కనీస కూలీ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో రైతులు వ్యవసాయ కూలీ సంఘాలు పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మార్చి నెలలో దేశవ్యాప్తంగా మూడు పార్టీలు ఒకటై సిపిఐఎంఎల్ మాస్‌లైన్‌గా ఏర్పడిందన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సిపిఐఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిన్న చంద్రయ్య, గడ్డం సదానందం, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు అడ్డూరి రాజు, ఫని, శ్రీనివాస్, దార లింగయ్య, అర్షం అశోక్, చొప్పరి పైడి, కొమురయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## దోపిడి పాలకవర్గాల ఎన్కౌంటర్ల హత్యాకాండకు విశాల విప్లవ ప్రజా ఉద్యమాలే మార్గం

నర్సంపేట, మే 30, ప్రభాతవార్త



బూటకపు ఎన్కౌంటర్‌లో హత్య చేయబడ్డ కాచిపల్లి అమరవీరుల సంస్మరణ సభ పట్టణంలో సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు ముందుగా కాచినపల్లి అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ పార్టీ జిల్లా నాయకులు బండి కోటేశ్వర్‌రావు రాచర్ల బాలరాజు గుంగుల దయాకర్‌ర, సూర్యంలు మాట్లాడుతూ 1991 మే 29వ తేదిన పార్టీ దళనాయకుడు కోటన్న విప్లవ ప్రజాసంఘాల నాయకులు, సుసేన చింతలక్ష్మి నంబూరి సీతారామయ్య పరుశురాములను నాటికాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్కౌంటర్ పేరా కాల్చి చంపిందని అన్నారు. పీడిత ప్రజల సమస్యలు పరిష్కరించలేని దోపిడి ప్రభుత్వాలు ప్రజల కోసం పోరాడుతున్న విప్లవకారులను చంపడమే పనిగా పెట్టుకున్నాయని నేడు దేశవ్యాప్తంగా నరమేదం సాగుతున్నదని వారు విమర్శించారు. కాచినపల్లి అమరవీరులు అందించిన చేపిన మార్గంలో నూతన ప్రజాస్వామ్య విప్లవం సాధించడం కోసం విప్లవకారులు ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, భోగి సారంగపాణి, పూలక్క, బన్న నర్సింగం, హరిబాబు, వీరన్న, కృష్ణ, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికుడి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త



గీత కార్మికుడి కుటుంబాన్ని సంఘ నాయకులు గురువారం పరామర్శించారు. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన ననుమాస సాంబయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు అనంతుల రమేష్ గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గురువారం నివాళులు అర్పించారు. అనంతరం సాంబయ్య గౌడ్ కుటుంబసభ్యులను రమేష్ గౌడ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, మండ యాకయ్య గౌడ్, శనిగరం మాజీ సర్పంచ్ ఊటుకూరి అశోక్ గౌడ్, మచ్చిక సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్రతో భద్రాచలం బయలుదేరిన హనుమాన్ స్వాములు

దుగ్గొండి,మే 30, ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన హనుమాన్ మాలాధారణ స్వాములు దీక్ష పూర్తి చేసుకొని ఇరుముడితో సైకిల్ యాత్రతో భద్రాచలం బయలుదేరారు. 41రోజుల మండల దీక్షలు నియమనిష్టలతో చేపట్టిన హనుమాన్ మాలధారణ స్వాములు గురువారం దీక్ష పూర్తి చేసుకొని ఇరుముడులతో సైకిల్ యాత్రతో భద్రాచలం వెళ్లారు. కాగా మండలంలోని తిమ్మంపేట గ్రామంలో హనుమాన్ భక్తులు 41 రోజులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ ఇరుముడితో భద్రాచలంకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో రడం రాజేందర్, గిన్నె స్వామి, దొనపాటి ఒంకార్ రెడ్డి, గిన్నె భాస్కర్, శ్రీనివాస్, సాంబయ్య, రాము, వెంకన్నచారి, మధుకర్, శ్రీకాంత్, మనోజచారి తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మరాయినిపహాడ్‌లో ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య

చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త



ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో గురువారం రాత్రి నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దాసరి బాలస్వామి(50) అనే వ్యక్తి వ్యవసాయంతో పాటు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడన్నారు. కాగా కొద్ది రోజులుగా బాలస్వామి మద్యానికి బానిస కావడంతో పాటు కుటుంబ కలహాలు వచ్చాయన్నారు. గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు.

-భార్య తల్లిమృతి చెందిన పక్షం రోజులకే...

కాగ మృతుడికి భార్య రత్నమేరి ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య తల్లి స్వయాన మృతుడి సోదరి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు అని స్థానికులు తెలిపారు. వీరి అక్క పక్షం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిందన్నారు. ఇదే క్రమంలో ఇతని భార్య రత్నమేరి తన తండ్రిని బుదవారం ఇంటికి తీసుకొచ్చిందన్నారు. తిరిగి గురువారం ఉదయం తన కుమారులతో సహా తండ్రిని గుంటూరుకు పంపించేందుకు వెళ్లిందన్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో కలహాలు మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని స్థానికులు తెలుపుతున్నారు. కాగా ఈ విషయంపై ప్రభాతవార్త ఎస్ఐ గూడ అరుణ్‌ను సంప్రదించగా మృతుడి భార్య వచ్చి ఫిర్యాదు చేశాకే పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

## కారు ఢీకొని మహిళ మృతి

ఖానాపురం, మే 30, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు కారు ద్విచక్ర వాహనానికి ఢీకొనడంతో మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని చిలుకమ్మ నగర్‌లో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు మండలం రాయినిగూడెంకు చెందిన గొంది నర్సమ్మ(55) వివాహ పనుల నిమిత్తం కొత్తగూడెం మండలంలోని సాధిరెడ్డిపల్లికి వచ్చిందని పనులు ముగించుకొని ఇదే గ్రామానికి చెందిన రవికిరణ్ ద్విచక్ర వాహనంపై నర్సంపేటకు వెళుతున్న క్రమంలో చిలుకమ్మనగర్ వద్ద భద్రాచలం నుండి వరంగల్ వెళుతున్న కారు అతి వేగంతో ఢీకొట్టడంతో రవికిరణ్, నర్సమ్మకు తీవ్ర గాయాలు కాగా వీరిరువురిని ప్రైవేటు వాహనంలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నర్సమ్మ పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## వదూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ నాయకులు


నర్సంపేట, మే 30, ప్రభాతవార్త



పట్టణంలోని సత్యం ఫంక్షన్ హాలులో సీనియర్ రిపోర్టర్ పాల్వంచ విజయ-సత్యనారాయణ దంపతుల ఏకైక కూతురు ఒలీవ వివాహం జగిత్యాల జిల్లాకు చెందిన ఒండపల్లి రమేష్‌తో గురువారం జరిగింది. ఈ వివాహానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్యగౌడ్, నర్సంపేట ఆంధ్రజ్యోతి ఆర్సి ఇంచార్జి ఉగ్గిడి శివుడు, సీనియర్ గైనకాలజిస్టు డా.ననిరటి రాజారామ్, రామకృష్ణ జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాచర్ల రమేష్‌గౌడ్, మాతృశ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గడ్డం శ్రీనివాస్, కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్, దండెం రతన్‌కుమార్, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

భూపాలపల్లి, మే30, ప్రభాతవార్త



సింగరేణి ఆద్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ అన్నారు. భూపాలపల్లి జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జీఎం మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ వేడుకలను స్థానిక మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా పలు రకాల ఆటలు, పాటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించాలన్నారు. ఈ సమీక్షలో ఎస్ఓటుజిఎం కవీంద్ర, అధికారులు జోతి, రామకృష్ణారెడ్డి, జిఎల్ ప్రసాద్, రాజశేఖరన, రవికుమార్, బిక్షమయ్య, డాక్టర్‌సురేష్, బాలరాజు, సీజే సురేఖ, క్రాంతికుమార్, బి శ్యాంప్రసాద్, జి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**-ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన**

**ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు శివసాయి కృష్ణరెడ్డి**



కాటారం, మే 30, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కాటారం మండలం దామరకుంట గ్రామంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు జి.శివ సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దామరకుంట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ముద్దం బాపు యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆకుల చంద్రశేఖర్, రామగుండం శ్రీనివాసచారి, మాజీ వార్డ్ మెంబర్లు కోడి ప్రవీణ్, ఇండ్ల సందీప్, బాసాని రాజస్వామి, బండం బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికుడు మృతి

కాటారం, మే 30, ప్రభాతవార్త



మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన బుర్రి వెంకటేశం (64) అనే గీతా కార్మికుడు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ నెల 21న రోజు వారిలో భాగంగా వృత్తిరీత్యా తాటిచెట్టు ఎక్కిన క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడగా తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారు. వెంకటేశం కుటుంబానికి ప్రభుత్వం తరుపున సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**-మంత్రి శ్రీధర్ బాబు పుట్టిన రోజు సందర్బంగా**

**-కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి**

మల్హర్ రావు, మే 30, ప్రభాతవార్త



మండలం లోని వల్లెంకుట, కొయ్యుర్, పీవీ నగర్ గ్రామ పంచాయితీ పరిధిలో గురువారం ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న సుమారు 500 మంది ఉపాధి కూలీలకు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్బంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి మజ్జిగ ప్యాకెట్ ల పంపిణి చేసిన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లాకవత్ సవేందర్, మండల మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, కాంగ్రెస్ పార్టీ అన్ని శాఖల నాయకులు, పార్టీ పెద్దలు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేటిపిపి ఆర్టిజన్‌ల సమస్యలను పరిష్కరించాలి

**-విద్యుత్ సౌదాలో డైరెక్టర్ హెచ్ఆర్ కు వినతి పత్రం**

గణపురం, మే 30, ప్రభాతవార్త



ఆర్టిజన్ అ సమస్యలను పరిష్కరించాలని గణపురం మండలం కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్-58 జెన్ కో అధ్యక్షులు ఎలకంటి రగోత్తం ఆద్వర్యంలో గురువారం విద్యుత్ సౌదా లో డైరెక్టర్ హెచ్ఆర్ (అడ్మినిస్ట్రేషన్) ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. కెటిపిపి లోని ఆర్టీజన్ కార్మికులు సుదూర ప్రాంతాల నుండి వస్తున్నారని వసతి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అర్టిజన్ కార్మికులకు వసతి గృహాలు సీనియారిటి జాబితా చేసి పదోన్నతులు కల్పించి, యూనిఫాంలను రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి సంవత్సరం సబ్బులు, సరుపులు, క్లాత్ లు అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రిజినల్ కార్యనిర్వాహక అధ్యక్షులు మామిండ్ల నాగరాజు, సభ్యులు లక్కం విజేందర్, బొమ్మకంటి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారావుపేట హనుమాన్ దేవాలయ అభివృద్ధికి చేయూత

గణపురం, మే 30, ప్రభాతవార్త



మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని ఉత్తర ముఖ అంజనేయ స్వామి దేవాలయానికి బిల్ల రఘునాధ్ రెడ్డి సహకారంతో గొర్లవీడు గ్రామ వాస్తవ్యులు తిప్పిరెడ్డి పద్మ-శంకర్ రెడ్డి లు రూ. 50 వేల వ్యయంతో గ్రానెట్ ను అందజేశారు. హనుమాన్ దేవాలయ ఆవరణలో రేకుల షెడ్డు కోసం రూ. 30 వేల వ్యయంతో రాజోజు నిర్మల-ఆనందం, రాజోజు చంద్రకళ-సాంబమూర్తి, రాజోజు రాధికా-రాజు దంపతులు నిర్మించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన దంపతులకు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెతి రవీందర్, వాలా నర్సింగరావు, దూలం శంకర్, ఆకుల దామోదర్, బెనికి రాజు, గాజ రమేష్, పూజారి భాస్కర్, గంపల స్వామి, గందే శ్రీను, గడ్డం చందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాముత్తారంలో ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

మహాముత్తారం, మే 30, ప్రభాతవార్త

మహాముత్తారం మండల కేంద్రంలో గురువారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జనహృదయ నేత, మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## ఘనంగా మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

భూపాలపల్లి, మే30, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు పట్టణ అద్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జరిగిన కార్యక్రమంకు జిల్లా కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు ఐత ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరు కాగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్టంలో కాంగ్రేస్ పార్టీని అధికారంలోకి తీసుకురావటానికి శ్రీధర్‌బాబు కృషి ఎంతో ఉందని, అధికారంలోకి వచ్చాక రాష్ట మంత్రిగా ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్టంలో ఐటి రంగాన్ని అభివృద్ధి పధంలోకి తీసుకుపోతున్నారని అన్నారు. సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య, కౌన్సిలర్‌లు దాట్ల శ్రీనివాస్, చల్ల రేణుక, కొరిమిల్ల రజిత శ్రీనివాస్, నాయకులు వేమలు మల్లేష్‌గౌడ్, పైడిపల్లి రమేష్, సహదేవ్, లక్ష్మారెడ్డి, కేవి అశోక్, సమ్మయ్య, ఐఎన్‌టియుసి నాయకులు జోగ బుచ్చయ్య, పసునూటి రాజేందర్, మధుకర్‌రెడ్డి, హుస్సేన్, మండల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎండీని సన్మానించిన ఐఎన్‌టియుసి నాయకులు

భూపాలపల్లి, మే30, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా పర్యటనకు వచ్చిన సింగరేణి సీఎండీ ఎన్ బలరాంను ఐఎన్‌టియుసి నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, నాయకులు కొలిపాక నర్సింగరావు, మండల శ్రీనివాస్, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ ఆద్వర్యంలో అన్నదానం

భూపాలపల్లి, మే30, ప్రభాతవార్త

భూపాలపల్లి జిల్లా ఎన్ఎస్‌యుఐ అద్యక్షులు బట్టు కర్ణాకర్ ఆద్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినంను పురస్కరించుకొని పట్టణంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అద్యక్షుడు ఐత ప్రకాష్‌రెడ్డి, జిల్లా నాయకులు పిప్పాల రాజేందర్, పోతర్ల ప్రేమ్‌కుమార్, మట్టేవాడ సురేష్, అఖిల్, అజయ్, మహేందర్, రాజు, ప్రవీణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# స్కూటి డిక్కిలోంచి రూ.2లక్షలు మాయం

**-ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా సంఘటన**

**-సిసి పుటేజి ఆధారంగా దర్యాప్తు**

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్**

*మహబూబాబాద్,మే30,ప్రభాతవార్త*

స్కూటి డిక్కిలోంచి రూ.2లక్షలు మాయమైన సంఘటన గురువారం జిల్లాకేంద్రంలోని ఇందిరాగాంధి సెంటర్‌లో ఉన్న ఎస్‌బిఐ ఎదురుగా చోటుచేసుకుంది. టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ కథనం ప్రకారం జిల్లాలోని కురవి మండలం బంచరాయితండాకు చెందిన లునావత్ గల్కి తన వద్ద ఉన్న రూ.2లక్షలను తన సోదరుని కుమారుడు రంజిత్ స్కూటిలో పెట్టి స్థానికంగా ఉన్న ఇందిరాగాంధి సెంటర్‌లోని మరో బ్యాంకు లోపలికి వెళ్లి వచ్చి చూసే సరికి స్కూటిలో డబ్బులు మాయమయ్యాయి. దీంతో నగదు చోరికి గురైందని గమనించిన వారు స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని సిసి పుటేజి ఆధారంతో విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# కుల,ఆదాయ సర్టిఫికెట్‌లు త్వరితగతిన అందజేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే30,ప్రభాతవార్త*




ఈ యేడాది విద్యాసంవత్సరం ప్రారంభం కానున్నందున విద్యార్థులు ధరఖాస్తు చేసుకునే కులం, ఆదాయాలకు సంబందించిన సర్టిఫికెట్‌లను వెంటనే మంజూరు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సర్టిఫికెట్‌ల విషయంలో ఆలస్యం చేయకుండా సరైన సమయంలో పిల్లలకు అందజేయాలన్నారు. అఖిల, ప్రణయ్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

*బయ్యారం,మే30,ప్రభాతవార్త*



విత్తనాల కొనుగోలులో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని ఏడిఎ ఎం.లక్ష్మినారాయణ సూచించారు. గురువారం మండలంలోని గౌరారం గ్రామంలో ఆయన మాట్లాడుతూ లైసెన్స్ ఉన్న డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పకుండా రసీదు తీసుకోవాలన్నారు. రసీదును పంటకాలం పూర్తి అయ్యేవరకు భద్రపరుచుకోవాలన్నారు. అదేవిధంగా బిజి-3 పేరుతో చలామని అవుతున్న హెచ్‌టి పత్తి విత్తనాలకు జిఈఎసి అనుమతి లేనందున రైతులు ఎవరు కూడా ఆ రకం విత్తనాలను కొనుగోలు చేయెద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంజి, ఎఈవో పూజిత తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని చర్లపల్లిలో వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ విత్తనాల కొనుగోలులో రైతులకు అవగాహన కల్పించారు.

# సీనియర్ జర్నలిస్టు తమ్మిశెట్టికి నివాళులు

*బయ్యారం,మే30,ప్రభాతవార్త*



ఇల్లందులో గత 15ఏళ్లుగా జర్నలిజంలో పనిచేసిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మృతిచెందారు. విషయం తెలుసుకున్న బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి క్లబ్ సభ్యులతో కలసి ప్రెస్‌క్లబ్‌లో సంతాపసభ ఏర్పాటు చేసి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రారెడ్డి, మునిందర్, చంద్రమౌళి, వెంకట్రావు, సతీష్, సంపత్, కపిల్, జిలాని, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

*మల్హర్ రావు, మే 30, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 55వ జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, మండల ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్, జడ్పిటిసి ఐత కోమల రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కేశరపు చంద్రయ్య, జిల్లా అధికార ప్రతినిధి అజ్మీరా జంపయ్య నాయక్, పాక్స్ వైస్ చైర్మన్ మల్కా సూర్యప్రకాష్ రావు, మాజీ జడ్పిటిసి కొండ రాజమ్మ, యువ నాయకులు బొబ్బిలి రాజు, దానపునేని సురేష్ రావు, మాజీ ఉప సర్పంచ్ కొండూరి మమత, ఇందారాపు ప్రభాకర్, మండల రాహుల్, లాకవత్ సవేందర్, ప్రశాంత్, మేనం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మామిడాల ఇస్తారికి పేటెంట్

*ఎడ్యుకేషన్ కేయూ, మే 30 ప్రభాతవార్త :*



"అంత్రాక్వినోన్ ఆఫ్ రుమేక్స్ వేసికారియాస్ యాజ్ ఎ డై-పెప్టిడైల్ పెప్టిడేజ్ ఇన్హిబిటార్" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను భారత ప్రభుత్వం పేటెంట్ కార్యాలయం డాక్టర్ ఇస్తారికి పేటెంట్ సర్టిఫికెట్‌ను జారీచేసింది. డీపీపీ-4 అనే ఎంజైమ్ ఇన్సులిన్ విడుదలకు తోడ్పడేజీఎల్‌పీ-1 అనే హార్మోన్‌ను నిరోధిస్తుంది. కాబట్టి ఈ డీపీపీ-4 అనే ఎంజైమ్ వలన ఇన్సులిన్ విడుదల తగ్గుతుంది. ఈ డీపీపీ-4 ఎంజైమ్ క్రియాశీలతను తగ్గిస్తే ఇన్సులిన్ విడుదల ఎటువంటి ఆటంకం లేకుండా జరుగుతుంది. తద్వారా రక్తంలో షుగర్స్థాయి తగ్గుతుంది. కావున రుమేక్స్ వేసికేరియస్ అనే మొక్క నుంచి అంత్రాక్వినోన్ రకానికి చెందిన రసాయనిక మూలకం ద్వారా ఈ డీపీపీ-4 క్రియాశీలతను తగ్గించడానికి అనువైన పద్ధతిని ప్రవేశపెట్టినందుకు గాను భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయం ఈ పేటెంట్‌ను జారీచేసింది. ఇన్ విట్రో, ఇన్ సిలికో పద్ధతుల ద్వారా అంత్రాక్వినోన్ రసాయనం డీపీపీ-4 అనే ఎంజైమ్‌తో ఏవిధంగా రసాయనిక చర్య నొందుతుంది అనేది దీనిలో వివరించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ అందించిన ప్రాజెక్టులో భాగంగా ఈ పరిశోధన జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 21మార్చి, 2022లో ఈ అంశానికి సంబంధించిన పేటెంట్ డాక్యుమెంట్‌లను ఫైల్ చేయగా దీనికి సంబంధించిన ఎవాల్యుయేషన్ పేటెంట్ కార్యాలయం ఎగ్జామినర్‌తో మార్చి 26, 2024న జరిగిందని, దానికి సంతృప్తిచెందిన పేటెంట్ కార్యాలయం డాక్టర్ మామిడాల ఇస్తారి, రీసెర్చ్ స్కాలర్ డాక్టర్ రాకేష్ దావెల్ల పేరుమీద పేటెంట్‌ను 29మే, 2024న గ్రాంట్ చేసిందని తెలిపారు. ఈ అంశానికి సంబంధించిన ఎన్.బీ.ఏ (భారత ప్రభుత్వ నేషనల్ బయోడైవర్సిటీ ఆథారిటీ) వారి అనుమతి కూడా 7మార్చి, 2024న లభించిందని తెలిపారు. ఇప్పటికే డాక్టర్ ఇస్తారి వివిధ పరిశోధనా అంశాలపై ఐదు పేటెంట్‌లను ఫైల్‌చేశారు. వందకు పైగా పరిశోధన పత్రాలను నేచర్ జర్నల్‌తోపాటు వివిధ జర్నల్స్‌లో ప్రచురించారు. పదకొండు మంది పరిశోధక విద్యార్థులు డాక్టర్ ఇస్తారి వద్ద పీహెచ్‌డీ పూర్తిచేశారు. ఈసందర్భంగా డాక్టర్ ఇస్తారిని పలువురు అభినందించారు.

# గోవధ నిషేధ చట్టాన్ని అమలుచేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 30 ప్రభాతవార్త :*

గోవధ నిషేధ చట్టాన్ని అమలుచేయాలని కేయూ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సంజీవ్‌కు విశ్వహిందూ పరిషత్ విశ్వవిదానయలయ నగర్ ప్రఖండ అధ్యక్షులు ఓం కుమార్ గురువారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను కాపాడాలని, గోవధను నియంత్రించాలని, లారీలు, డీసీఎంలలో క్లోజ్డ్ కంటైనర్ ద్వారా జరిగే గోవుల అక్రమ రవాణాపై తగినచర్యలు తీసుకోవాలని, చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని కేయూ ఎస్‌హెచ్‌ఓకు విజ్ఞప్తిచేసినట్లు తెలిపారు. ఇటీవల కాలంలో జిల్లాలో గోవుల అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతుందని, గోవధ నిషేధ చట్టమున్నా అక్రమ రవాణాదారులు ఏమాత్రం భయపడకుండా ఆవులను, గేదెలను అక్రమంగా రవాణా చేస్తూ దారుణంగా కిరాతకంగా వధిస్తున్నారని వివరించారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు ఓంకుమార్, మహానగర సహాకార్యదర్శి నాగుల ప్రసాద్, బజరంగ్‌దళ్ సహ సంయోజక్ సూతారి సాయిరాం, కనుకుంట్ల వెంకటేశ్వర్లు, మిట్టపల్లి శ్రీకాంత్, చీకటి సతీష్, శ్రావణ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

# రేషన్ డీలర్ల మండల నూతన కమిటీ ఎన్నిక

*మరిపెడ,మే30,ప్రభాతవార్త*



మండల రేషన్‌డీలర్ల నూతన కమిటీని గురువారం రేషన్‌డీలర్లు కౌంటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. మండల రేషన్‌డీలర్లసంఘం అధ్యక్షునిగా అనంతగిరి వెంకన్న, గౌరవ అధ్యక్షునిగా గుగులోతు రాము, ఉపాధ్యక్షులుగా భూక్య వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గంధం భద్రయ్య, కోశాధికారి వీరగాని ఉపేందర్, గౌరవ సలహాదారుగా టి.ఉపేందర్, ఎస్.కె అబిబుద్దిన్, భూక్య శ్రీనివాస్, గుగులోతు వసంతరెడ్డి, చందా వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా భద్రు, గంధసిరి ఉపేంద్ర, గోపగాని హిమబిందు, టి.సంతోష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందున ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మండల పరిధిలోని డీలర్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య కిషన్, నర్సింహారావు, దాసయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

*మరిపెడ,మే30,ప్రభాతవార్త*



మున్సిపాలిటి పట్టణంలో గత కొంతకాలంగా సెంట్రల్ లైటింగ్ లేక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి దుండి వీరన్న ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మరిపెడలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పట్టణంలో సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్‌కు వెంటనే మరామత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లైటింగ్ కోసం వేలరూపాయలు ఖర్చుచేస్తున్నా మున్సిపాలిటి అధికారులు ప్రజలకు వీదిలైట్లు ఏర్పాటు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట మండల సిపియం నాయకులు ఉన్నారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడాలి

*మరిపెడ,మే30,ప్రభాతవార్త*

సిఐటియు కార్మికుల పక్షాన నిలబడుతూ వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని బిల్డింగ్ అండ్ అధర్ కనస్టక్షన్స్‌యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్‌హౌజ్ వద్ద సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మిక జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 53సంవత్సరాలుగా కార్మికుల పక్షాన వారి హక్కుల కోసం నిలబడుతూ పోరాడుతూ పనిగంటలు తగ్గించాలని, దోపిడి విధానాన్ని అరికట్టాలని, సిఐటియు ఉద్యోగ కార్మిక సంఘాల ఐక్యత కోసం కృసిచేసిందన్నారు. కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు సంఘంలో వేలాదిగా చేరాలని పిలుపునిచ్చారు. బండ వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముత్తయ్య, యాదగిరి, సుంకరి వెంకన్న, లింగన్న, నాగన్న, పరుశురాములు, బిక్కునాయక్, ఉపేందర్, అర్జయ్య తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు,మే 30,ప్రభాతవార్త

కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో ఇటీవల ఎంపీ ఎన్నికల ప్రచారంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొంది మడిపల్లి గ్రామంలో ఇంటికి వచ్చిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి సాయిమల్లును పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గురువారం పరామర్శించిన,అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, వెంకటనారాయణ గౌడ్,మెరుగు మల్లేశం గౌడ్, కందాడి అచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్, మడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వెన్నెం సోమిరెడ్డి, నాయకులు వేల్పుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్, సోమేశ్వర్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# సాగుకు...'సై'

**దుక్కులు దున్ని,సాగుకు సై అంటున్న రైతులు**

**వాణిజ్య పంటలపై ఆసక్తి**

**కోతుల ప్రభావంతో తగ్గుతున్న ఆపరాలు సాగు**

**నాణ్యమైన విత్తనాలకోసం ఎదురుచూపు**

**రైతులకు అవగాహాణ కల్పిస్తున్న వ్యవసాయ శాఖ**

**వరికి రూ. 5వందల బోనస్‌తో సన్నాల వైపు రైతులు మొగ్గు**

**రోహిణి కార్తెతో నారుమడులను సిద్ధం చేసుకుంటున్న రైతులు**

నెల్లికుదురు, మే 30, ప్రభాతవార్త

రైతు అంటే వ్యవసాయంలో నిమగ్నమై భూమిని నమ్ముకుని ఉన్న వ్యక్తి,రైతే దేశానికి వెన్నెముక.. రైతు లేనిదే రాజ్యం లేదంటారు. భూమిని, ప్రకృతని నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న రైతులు తొలకరి వర్షాలు రావడంతో దుక్కులు దున్నుకోవడం మొదలు అటు తరువాత రోహిణి కార్తె ప్రారంభం అవడంతో వరిలో దీర్ఘకాలిక పంటలను వేసుకవడం కోసం ఓ ప్రణాళికను తయారుచేసుకుని నారుమడులు తయారు చేసుకోవడం మొదలు పెద్తారు.ప్రస్తుతం రోహిణి కార్తె రావడంతో మండలంలో రైతులు వ్యవసాయ సాగుకు సై అంటున్నారు.వ్యవసాయాన్ని నమ్ముకుని జీవితంచే రైతన్నలకు తమతమ కుటుంబాల్లో పెరుగుతున్న ఖర్చుల దృష్టిలో పెట్టుకుంటూ ఖర్చులకు తగిని విధంగా తమ కుటుంబానికి వ్యవసాయంలో పొందాల్సిన ఫలితాలను లెక్కకడుతూ వ్యవసాయంలో ముందుకు పోతున్నారు. ఈ క్రమంలో వాణిజ్య పంటలైన మిర్చి,పసుపు,పత్తి పంటల వైపు రైతులు ఆసక్తి కనపరుస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో అపరాలు కందులు, పెసల్లు, మినుములు, జనుములులతో పాటు మొక్కజొన్న,వివిద కూరగాయాల సాగుచేసె రైతులు ఉన్నప్పటికి, ఈ పంటలపై అసక్తి ఉన్నప్పటికి రోజురోజుకు గ్రామాల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో రోజురోజుకు పెరిగిపోతున్న కోతుల బాదను తట్టుకోలేక అయా పంటల సాగు వేసుకోలేక పోతున్నామని రైతులు వాపోవడంతో అయా పంటల సాగుతగ్గుతుంది. ఈ పంటలు పోగా మిగిలిన ముఖ్యమైన పంట వరి కావడంతో ప్రతి రైతు తనకున్న కొద్దోగొప్పో భూమితోపాటు కోతుల బాదకు వేగలేక అభూములను సైతం వరిపంటకోసం చదును చేసి వరిపంటకు సంసిద్దులౌలతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సా రెస్పి కాలువల ద్వార నీరు రావడంతో ఎండాకాలంనే చెరువులు నిండేవని,ఇప్పుడు వర్షాలు పడితెనే వరిపంటను సాగు చేసుకోవాలా ? అనే సందిగ్దంలో రైతులున్నారు.పాలక ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలొ పెట్టుకుని ప్రాజెక్టులను మరమత్తులు చేపి వ్యవసాయానికి నీరు,సకాలంలో రైతు భరోసా,ఏక కాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని కోరుకుంటున్నారు. మండలంలో వ్యవసాయ సాగుపై మండల వ్యవసాయ అధికారి నెలకూర్తి రవీందర్‌రెడ్డి 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ....

గత వానాకాలంలో మండలంలోని 17 రెవిన్యు గ్రామాల పరిధిలో 33వేల ఎకరాల్లో వివిద పంటలను రైతులు సాగు చేశారు.అందులో ఎక్కువ మొత్తంలో రైతులు 20వేల ఎకరాల్లో వరి సాగుచేయగా,సన్నరకం వడ్లు పండించిన రైతులు 15వేల ఎకరాలు,5వేల ఎకరాల్లో దొడ్డురకంను సాగు చేశారు.పత్తి పంటను 92వందల ఎకరాల్లో సాగు చేయగా, మిరుప పంటను 2211 ఎకరాల్లో,అపరాలు 152 ఎకరాల్లో,పసుపు 75 ఎకరాల్లో సాగు చేశారు.కాగ మండలంలోని 18వేల రైతులకు గాను ఏటా గత వానం కాలం ఎకరానికి రూ.5వేల చొప్పున రైతు బంధు 12 విడుతల్లో 2018నుండి రూ.192 కోట్ల 52 లక్షలు పంటపెట్టుబడి కింద రైతులకు వారివారి ఖాతాల్లో జమయ్యాయి.

**ప్రభుత్వం ప్రోత్సహంతో ఆయిల్‌ఫామ్ సాగు :** మొదట్లో ఆయిల్‌ఫామ్ పంట సాగుపై



రైతులు ఆసక్తి చూపించకపోయ్యేది. ఆయిల్‌ఫామ్ పంటసాగుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సహంతోపాటు వ్యవసాయ శాఖ,ఉద్యానవన శాఖ వారు నిరంతరం ఆయిల్‌ఫామ్ పంటపై రైతులకు అవగాహాణ కల్పిస్తుండటంతో క్రమేన రైతులు ఆసక్తి చూపడం వలన నేడు మండలంలోని వివిద గ్రామాల్లో 598 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగును చేస్తున్నారు. ప్రభుత్వం మండలంలోని రైతులకు పంటలపై అవగాహాణ కలించడం,పంటల సమస్యల నివృత్తి కోసం మండలంలోని 17 రెవిన్యు గ్రామాలను 6క్లస్టర్లుగా విభజించి స్వంత భవనాల( రైతు వేదికల)తో వ్యవసాయ విస్తరణ అధికారులతో రైతులకు పంటలపై అవగాహణ కల్గిస్తున్నాము.

**1)నెల్లికుదురు క్లస్టర్ ఏఈఓ :** వల్లంల ప్రవీణ్ సెల్ నెం 7288891754 గ్రామాలు నెల్లికుదురు,బ్రాహ్మణకొత్తపల్లి,రావిరాలు. రైతు వేధిక నెల్లికుదురులో ఉంది.

**2) చిన్నముప్పారం క్లస్టర్ ఏఈఓ :** ఎంఏ ముజాహిద్ సెల్ నెం 7288891752 గ్రామాలు చిన్నముప్పారం,రాజులకొత్తపల్లి. రైతు వేధిక చిన్నముప్పారంలో ఉంది.

**3) చిన్ననాగారం క్లస్టర్ ఏఈఓ** ః బందెల సుమన్ సెల్ నెం 7288891755 గ్రామాలు చిన్ననాగారం,నైనాల. రైతు వేధిక హనుమాన్ నగర్ తండ శివారులో ఉంది.

**4) ఎర్రబెల్లిగూడెం క్లస్టర్ ఏఈఓ** ః రాంపెల్లి చందన సెల్ నెం 7288891751 గ్రామాలు ఎర్రబెల్లిగూడెం.కాచికల్,మెచరాజుపల్లి. రైతు వేధిక ఎర్రబెల్లిగూడెంలో ఉంది.

**5) మునిగలవీడు క్లస్టర్ ఏఈఓ** ః అడ్డగట్ల ప్రతిభ సెల్ నెం 7288891753 గ్రామాలు మునిగలవీడు,శ్రీరామగిరి,మదనతూర్తి. రైతు వేధిక మునిగలవీడులో ఉంది.

**6) ఆలేరు క్లస్టర్ ఏఈఓ** ః బానోతు శిరీష సెల్ నెం 7288891749 గ్రామాలు ఆలేరు,వావిలాల,నర్సింహులగూడెం. రైతు వేధిక ఆలేరులో ఉంది.

ఈ సంవత్సరం వానాకాలం సాధరణ లేదా అంతకు మించిన వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున పంటల సాగు అశాజనకంగా ఉంటుందని అశిస్తున్నాం. రైతులు అధిక ధర వలన మండలంలో పసుపుసాగు గణనీయంగా పెరిగే అవకాశం ఉందనుకుంటున్నాను. మిగితా పంటలు గత సంవత్సరం వలనే సాధరణ విస్దిర్ణంలో సాగు అయ్యే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

**పలువురు రైతులు మాట్లాడుతూ....**

ఏదిఏమైనా రైతులు పంటలు పండివ్వడానికి కాలువల ద్వార సాగునీరు అందించి చెర్లన్నీ నింపాలని,నాణ్యమైన విద్యుత్ సరఫరా,విత్తనాలు కొరత లేకుండా అందించాలని,ఏక కాలంలో రుణమాఫీ,పంట పెట్టుబడి కింద ప్రభుత్వం అందచేసె రైతు భరోసా ఎకరాకి ఒక్కంటికి యాసంగి,వానాకాలం కలిపి రూ.15వేలు అందించాలని,సబ్సిడిల్లో పర్టిలైజర్ అందించాలని రైతులు ప్రభుత్వం నుండి అశిస్తు,అమలు చేయాలని కోరుకుంటున్నారు. అపరాలు పెసల్లు, కందులు, మినుములు, జనుములతోపాటు వేరుశనగ వంటి పంటలు పండియ్యాలని ఉన్నా, ప్రస్తుతం కోతుల బెడదను తట్టుకోలేక చిరవకు పంటలు వేయడం మానుకుంటున్నామని ప్రభుత్వం కోతుల కట్టడికి ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుని రైతుల ఆదుకోవాలని సూచిస్తున్నారు









## ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు



తొ ర్రూరు,మే 30,ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ సమాచార శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను గురువారం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సంర్భంగా బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజంమూరి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో మంత్రి శ్రీధర్‌బాబు పాత్ర ఎనలేనిదని అన్నారు. రాష్ట్రంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాలతో పాటు బ్రాహ్మణుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని,వైదిక విద్యకు ప్రోత్సాహం అందించడంలో,సంప్రదాయాలు కాపాడడంలో విశేషంగా కృషి చేస్తున్నారని,పేద బ్రాహ్మణ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి,స్వయం ఉపాధికి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ శ్రీధర్ బాబు ఆదర్శంగా నిలుస్తున్నాడని కొనియాడారు. ధర్మ సంరక్షణకు,బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వపరంగా చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఓలేటి లక్ష్మణచార్యులు,ప్రతినిధులు కేవీ సింగ్,సుధీర్,రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



ఇనుగుర్తి, మే 30, ప్రభాతవార్త

పోరాటం నినాదంతో ఏర్పడిన సిఐటియు 5దశాబ్దాలుగా కార్మికుల హక్కుల పరిరక్షణ,వేతనాల కోసం జరిగిన పోరాటాల్లో సిఐటియు ముందంజలో ఉందని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి జయరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవంను మండల అధ్యక్షులు బొల్ల రాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుజ్జునూరి యాకమ్మ, గుజ్జునూరి దేవేంద్ర, తమ్మడపల్లి సుగుణ, పప్పుల ఉమ, ఇసంపెల్లి సోమక్క, లింగారపు దర్గయ్య, గుజ్జునూరి యాకయ్య, మంగళపల్లి వీరయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విత్తన కొనుగోలులో రశీదులు తీసుకోవాలి : ఎంఏఓ రవీందర్‌రెడ్డి

నెల్లికుదురు, మే 30, ప్రభాతవార్త

రైతులు విత్తనాలు కొనుగోలు చేసెటప్పుడు తప్పనిసరిగా డీలర్లవద్దనుండి రశీదులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నెలకూర్తి రవీందర్‌రెడ్డి రైతులకు సూచించారు. గురువారం మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....లైసెన్సు లేని విత్తనడీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయోద్దని,కొనుగోలు చేసిన రశీదులను పంటకాలం పూర్తి అయ్యేంతవరకు భద్రపర్చుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ సాగు,దుక్కులు చేసుకునే విదానం మొదలైన అంశాలపై అవగాహాణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాంపెల్లి చందన,కారోబార్ దుబార్ల సాయిలు,రైతులు పర్నే శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మరాతి యాకన్న,దేవేందర్‌రెడ్డి,జంగ వంశీ,హరీష్,జిలాని పాష, ఎర్రబెల్లి మురళిధర్‌రావు,వెంకటేశ్వర్‌రావు,పర్నే కేశవరెడ్డి,దేగల వెంకన్న, కుమారస్వామి, సుధాకర్, ఎల్తూరి క్రాంతి,కోటగిరి గుంశావలి, రాజాలు, వెంకన్న, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంకు నిందితుడి అరెస్ట్

## స్వాధీనం చేసుకున్న బంగారం, వెండి
## స్టాక్ మార్కెట్‌లో పెట్టినట్లు వెల్లడి
## నమ్మించి మోసం చేశాను
## నిందితుడు వివరాలు వెల్లడి

మంగపేట మే30, ప్రభాతవార్త

మంగపేట మండలంలో గత వారం రోజులుగా సంచలనం రేపిన కెనరా బ్యాంకు నగల వ్యవహారం ఎట్టకేలకు తెరపడింది. చాలా రోజుల తర్వాత ఆలస్యంగా వెలుగు చూసిన రాజుపేట కెనరా బ్యాంకులోని బంగారం కాజేసిన కేసులో నిందితుడు అయిన నమ్మెట ప్రశాంత్(32) గోల్డ్ అప్రైజర్‌ను నమ్మదగిన సమాచారం మేరకు గురువారం ఏటూర్‌నాగారం ఎక్కెల క్రాస్ రోడ్డు వద్ద అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించగా ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.



గత 2సంవత్సరాలుగా కెనరా బ్యాంకు రాజుపేటలో నందు గోల్డ్ అప్రైజర్‌గా పని చేస్తూ బ్యాంకు ప్రక్కనే సాయిరామ్ జ్యుల్లరీస్ పేరుతో బంగారం నగల దుఖానం నడుపుతూ జీవిస్తున్నాడని అని చెప్పి గత 3నెలలుగా వినియోగదారులు బ్యాంకులో లోన్‌లు కొరకు పెట్టిన బంగారాన్ని కాజేసి సొంత అవసరాలకు వాడుకున్నాడని ఆబంగారం షాపు వద్దకు వచ్చే కష్టమర్‌లకు నగల కొరకు బయానాగా ఇచ్చే డబ్బులను స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి ఉపయోగిస్తూ మొదటి 5లక్షలు పెట్టుబడిగా పెట్టి నష్ట పోయాడని తర్వాత మరో 5లక్షలు పెట్టుబడి పెట్టి నష్ట పోయాడని అదే విధంగా తన వద్దకు వచ్చే కష్టమర్‌లు ఇచ్చే బయానా డబ్బులను స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి వాడుకుని ఈసంవత్సరం మార్చి వరకు సుమారు 70లక్షలు నష్ట పోయాడని ఈక్రమంలోనే కష్టమర్‌లు ఇచ్చిన డబ్బులకు బంగారం ఇవ్వాల్సిందిగా లేదా వారికి డబ్బులు తిరిగి ఇవాల్సిందిగా తనపై ఒత్తిడి తేవడంతో ఇవ్వడానికి తన వద్ద డబ్బులు లేక పోవడంతో ఏవిధంగానైనా డబ్బులు సంపాదించాలని కష్టమర్లకు ఇవ్వాలని తాను పని చేస్తున్న బ్యాంకులోనే కష్టమర్‌లు గోల్డ్‌లోన్ కోసం పట్టే బంగారాన్ని కాజేసి అట్టి బంగారాన్ని కుదువ పెట్టి వచ్చిన డబ్బుని వారికి ఇచ్చి మిగిలిన డబ్బుని స్టాక్ మార్కెట్‌లో పెట్టి మరి కొంత డబ్బులు సంపాదించాలని నిర్ణయం తీసుకున్నానని అట్టి బంగారాన్ని కాజేయుటకు అనువైన సమయం కోసం వేచి చూసి గత మార్చి నెల నుండి బ్యాంకులో బంగారం లోను కోసం వస్తున్న వారి బంగారం శుద్దతని పరీక్షించి తన వద్దకు వచ్చే బంగారాన్నే బ్యాంకులోనే పరీక్షిస్తున్నట్లు నటించి ఎవరూ చూడని సమయంలో అట్టి బంగారం ప్యాకెట్‌లో కాజేసానని దాని స్థానంలో నకిలీ బంగారాన్ని పెట్టి అసలు బంగారాన్ని కాజేసే వాడినని గత 3నెలలుగా బ్యాంకులో మొత్తంగా 24మంది కష్టమర్‌లకు చెందిన బంగారం లోన్ కోసం వచ్చిన కష్టమర్‌ల బంగారాన్ని బ్యాంకు నుండి కాజేసి వచ్చిన డబ్బులను స్టాక్ మార్కెట్‌లో పెట్టి నష్ట పోయానని నిందితుడు చెప్పినట్లు ఎస్ఐ రవి కుమార్ తెలిపారు. నిందితుని నుండి స్వాధీనం చేసుకున్న బంగారం 47గ్రాములు వాటి విలువ 2,82,000, వెండి 2.190కేజీలు దాని విలువ 2,19,000, నగదు 2,51,000 ఒక కారు, 2మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈకేసును చేధించడానికి కృషి చేసిన ఏటూర్‌నాగారం సీఐ రాజు, మంగపేట ఎస్ఐ జి.రవికుమార్, ములుగు సీసీఎస్ సిబ్బందిని ఏటూర్‌నాగారం ఏఎస్పీ అభినందించారు.

## వరంగల్ వన్ డిపోలో ప్రగతి చక్రం అవార్డులు అందజేసిన డిపో మేనేజర్

ప్రభాతవార్త-బాలసముద్రం:

టిఎస్ఆర్‌టిసి వరంగల్ వన్ డిపోలో గురువారం మార్చి, ఏప్రిల్ 2024 నెలలకు సంబంధించిన ప్రగతి చక్రం అవార్డులు డిపో మేనేజర్ వంగల మోహన్ రావు డిపో ఉద్యోగులకు అందజేశారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సన్మానించి అవార్డులను, కొంత నగదును క్యాష్ అవార్డుగా కండక్టర్, డ్రైవర్, గ్యారేజ్ సిబ్బందికి డిపో మేనేజర్ వంగల మోహన్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డిపో మేనేజర్ వంగల మోహన్ రావు మాట్లాడుతూ ఇటువంటి అవార్డులు డిపోలోని ప్రతి ఒక్కరూ అందుకొనే విధంగా పోటీ పడాలని, అందరూ ఈ అవార్డులు అందుకోవాలని, వరంగల్ వన్ డిపోని రాష్ట్రంలోనే ఉత్తమ డిపోగా పేరు తెచ్చే విధంగా కార్మికులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిసి సాంబయ్య, లక్ష్మే లక్ష్యం సాధనలో భాగంగా ఒక చక్కటి గీతాన్ని ఆలపించి కార్మికులను అధికారులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ సంతోష్,



అసిస్టెంట్ మేనేజర్ మెకానికల్ టి.శ్రీనివాసులు, టిఐలు, కంట్రోలర్లు, ఏడీసీలు, డిఎం ఆఫీస్ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం పోరాడండి!మతోన్మాదాన్ని వ్యతిరేకించండి!

### -సిఐటియు 54వ వ్యవస్థాపక దినోత్సవంలో
### నకరకంటి రామ్‌చందర్ పిలుపు

పర్వతగిరి, మే 30, ప్రభాతవార్త

సిఐటియు 54వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో సిఐటియు మండలొగ్గు యాకయ్య అధ్యక్షతన జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్ పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడుకుంటూ, కార్మికవర్గ రాజ్యాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఏఐటీయూసీ నుండి, కలకత్తా మహాసభల్లో 1970మే 30వ తేదీన సీఐటియు ఏర్పడిందన్నారు. కార్మిక వర్గం సామరస్యం నుండి, కార్మిక వర్గ పోరాటం కోసం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్, గ్రామ అధ్యక్షులు ఒగ్గు యాకయ్య, పసునూరి మహేందర్, చెదల వెంకన్న, వెంకట సాయిలు, ఎల్లయ్య, కొమరమ్మ, ఒగ్గు సుగుణమ్మ, సముద్రాల మైసయ్య, కడియం యాకరాములు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### పురుగులమందు తాగి బాలుడు మృతి

గంగారం, మే 30, ప్రభాతవార్త

మండలంలోని చింతగూడెంలో ఈసం కాంతారావు, శారద దంపతుల కుమారుడు హర్షవర్ధన్ (10) పురుగులమందు తాగి మృతి చెందాడు. నాలుగు రోజుల క్రితం ఇంట్లో ఉన్న గడ్డిమందు తాగిన హర్షవర్ధన్ అస్వస్థతకు గురికాగా వైద్యం కొరకు హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారని, అక్కడ చికిత్స పొందుతూ గురు వారం మధ్యాహ్నం మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటన గ్రామస్తులను ఎంతగానో కలచివేసి కన్నీరు పెట్టించింది.



### రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల ంలోని ముగ్దుంపురం గ్రామ సమీపంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. మండలంలోని జల్లి గ్రామ తండాకు చెందిన బోడ మోహన్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం మీద నుండి నర్సం పేటకు వెళుతున్నాడన్నారు. ఈ క్రమంలో ముగ్దుంపురం క్రాస్ రోడ్డు సమీపంలో నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు ఢీకొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో మోహన్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. వెంటనే అంబులెన్స్‌లో నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ గూడ అరుణ్ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.



### శతాధిక వృద్ధురాలు మృతి

చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో శతాధిక వృద్దురాలు మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని కొనవాడకు చెందిన రానమల్ల శాంతమ్మ(102) అనే వృద్దురాలు ఇటీవలే అనారోగ్యానికి గురైందన్నారు. దీనికి తోడు రోజు రోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత తాకిందన్నారు. దీంతో గురువారం ఉదయం మృతిచెందిందన్నారు. కాగా విషయం తెలుసుకున్న స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



### రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

ఖానాపురం, మే 30, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన సంఘటన మండల కేంద్రం శివారులో గురువారం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన కోరె రాజన్న నర్సంపేట నుండి ధర్మరావుపేటకు వెళుతున్న క్రమంలో బుదరావుపేట గ్రామానికి చెందిన మంగిలాల్ నడుచుకుంటూ వెళుతుండగా ద్విచక్ర వాహనం మంగిలాల్‌కు ఢీకొనడంతో మంగిలాల్‌కు కాలు విరిగిపోగా కోరె రాజన్నకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడికి చేరుకున్న ఎస్ఐ రఘుపతి వీరిరువురిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**మొదటి పేజి తరువాయి :**

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీయాక్టు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హన్మకొండ జిల్లా కలెక్టరన సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని విత్తనాలు,ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా పలు షాపుల్లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ,కాలంచెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుల మందులు అమ్మితే సహించేది లేదని,పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, ప్రతి దుకాణం ఎదుట ఎరువులు,విత్తనాల ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని సూచించారు.డీలర్ షాప్ లైసెన్స్ వివరాలను ప్రదర్శించాలని చెప్పారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తనాలు,ఎరువులను విక్రయించాలన్నారు.విత్తనాలు,ఎరువుల నిల్వల వివరాలను రోజువారీగా రిజిష్టర్లలో పొందుపరచాలని చెప్పారు.రైతులు విత్తనాల ఖాళీ సంచులను పంటకాలం పూర్తయ్యే దాకా భద్రపరుచుకోవాలని,ఒక వేళ రైతు నష్టపోయినట్లయితే ఆయా కంపెనీల నుంచి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు.రైతులకు నకిలీ విత్తనాలు అమ్మరాదని ఒక వేళ ఏవైనా ఫిర్యాదులు వస్తే దుకాణాదారులపై



తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల వ్యవసాయ శాఖ అధికారిని ఎప్పటికప్పుడు తమ సిబ్బందితో తనిఖీలు చేయించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటనారాయణ, రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కె.నారాయణ, జెడిఏ రవీందర్ నాయక్, ఏడిఏ రవీందర్ రావు, ఏవో శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు. తహసీల్దార్ ఏ.వీ భాస్కర్,మున్సిపల్ కమీషనర్ నరసింహ పాల్గొన్నారు.

# విత్తనాలు ఎరువుల షాపును ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్

**-రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, మే 30 ప్రభాతవార్త :*

రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. గురువారం జనగామ జిల్లాకేంద్రంలోని జేకేఎస్ విత్తనాల షాపును జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి తనిఖీచేశారు. ముందుగా రిజిస్టర్లను తెప్పించుకొని రోజువారి విక్రయాలను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాల స్టాకు నిల్వలను రిజిస్టర్‌ల వారీగా పరిశీలిస్తూ విక్రయ వివరాలు నమోదుచేస్తూ ఏ రైతుకు విక్రయిస్తున్నారో వారిపేరు, చిరునామా, సెల్‌నెంబర్ వంటి పూర్తి వివరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, విత్తనాలు, ఎరువుల విక్రయాలలో రైతులు మోసపోకుండా రైతులకు ఒడగా నిలబడాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులతో ఫోన్‌లో స్వయంగా మాట్లాడారు. రైతులు ఎమ్మార్పీ ధరకే విత్తనాలు కొనుగోలు



చేశామని తెలుపడంతో సంతృప్తి వ్యక్తంచేశారు. విత్తన లైసెన్స్ కలిగిన దుకాణాలలో లభించే అన్నిరకాల పత్తి విత్తనాలు ఒకేరకమైన దిగుబడినిస్తాయని, కేవలం ఒక రకమైన పత్తివిత్తనాలకే రైతులు మొగ్గు చూప రాదని ఈవిషయంలో జిల్లాలోని రైతులందరూ గ్రహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందచేయాలని గొప్పసంకల్పంతో చర్యలు తీసుకుంటుందని తెలియచేశారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయ్యాలి

**రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య**

**- పోలీస్ కమిషనర్, జి డబ్ల్యూ ఎంసి కమిషనర్, అదనపు కలెక్టర్లు, డిసిపి, డిఆర్‌ఓలతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష**

**- క్షేత్ర స్థాయిలో పరిశీలించి పక్కడ్బందీ నిర్వహణకు దిశా నిర్దేశం**

*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, ఇందులో ఎటువంటి లోటుపాట్లకు తావీయరాదని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. జూన్ 4వ తేదీన నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గురువారం ఏనుమాముల మార్కెట్ యార్డులో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జి డబ్ల్యూ ఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా సంధ్యారాణి, డిసిపి రవీందర్, డిఆర్‌ఓ శ్రీనివాస్‌లతో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏర్పాట్లను ఏనుమముల మార్కెట్ యార్డ్‌లో రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మూడంచెల భద్రత వ్యవస్థ, వాహనాల పార్కింగ్, మళ్లింపు, బారికేడింగ్, పారిశుద్ధ్యం, తాగునీరు. ఎన్నికల సిబ్బందికి కౌంటింగ్, ఏజెంట్లకు వసతులు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, వైద్యం, మొబైల్ అంబులెన్స్ అందుబాటులో ఉంచడం, అగ్నిమాపక నివారణ పరికరాల, వాహనాల ఏర్పాట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించి పక్కడ్బందీ నిర్వహణకు దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలన్నారు. గుర్తింపు కార్డులు కలిగిన సిబ్బంది, వ్యక్తులను మాత్రమే అనుమతించాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్స్ వద్దనే కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే సంబంధిత రాజకీయ పార్టీల ఏజెంట్లకు కూడా గుర్తింపు కార్డులను జారీ చేశామన్నారు. అలాగే సంబంధీత రాజకీయ పార్టీల ఏజెంట్లకు కఊడా గుర్తింపు కార్డులను జారీ చేస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రవేశించే వారికి సెల్‌ఫోన్ అనుమతి ఉండదని, ముందుగానే సెల్‌ఫోన్ డిపాజిట్ చేసి రసీదు పొందాలని తెలిపారు. జూన్ 4 ఉదయం ఎనిమిది గంటలకు ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుందని, ప్రతి రౌండ్‌కు లెక్కింపు వివరాలను డిస్‌ప్లే బోర్డు నందు ప్రదర్శించడంతోపాటు, ఎన్‌కోర్ నందు అప్డేట్ చేయడం జరుగుతుందని, లెక్కింపు పూర్తయిన అనంతరం ఈవీఎంలను తిరిగి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి సీల్ వేస్తారని తెలిపారు. రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు, ప్రజలు ఓట్లు లెక్కింపు సజావుగా పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు. అనంతరం ఏనుమాముల మారెనకట్ యార్డులో నిర్వహించనున్న వరంగల్ మెంట్ నియోజవకర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏర్పాట్లకు కలెక్టర్ పి. ప్రావీణ్య, సిపి అంబర్ కిషోర్ ఝా, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా సంధ్యారాణి, డిసిపి రవీందర్, డిఆర్‌ఓ శ్రీనివాస్ కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారదర్శకతతో కూడిన ఏర్పాట్ల విషయంలో ఖచ్చితత్వం పాటించే విధానంలో చేపట్టవలసిన వాటిపై అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. అనంతరం విజిటర్స్ రిజిస్టర్‌లో వారు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ జిడబ్ల్యూ ఎంసీ, ఆర్ డబ్ల్యూ ఎస్, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, ఎన్‌పిడిసి ఎల్, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ I పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

*వరంగల్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :*



జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలలో జూన్ 9న నిర్వహించే గ్రూప్ -1 పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలిన హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా ప్టానయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కల్టెరేట్‌లోని సమావేశ మందిరంలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జూన్ 9న నర్వహించనున్న గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతతో పాటు పరీక్ష కేంద్రాల చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పర్యవేక్షించాలన్నారు. పరీక్ష పూర్తయ్యేంత వరకూ నిరంతర నిఘా తప్పనిసరి అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థుల కోసం పరీక్ష కేంద్రాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడా లని కోరారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ.భారీ, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఆర్డీసీ డీఎం ధరంసింగ్, అన్ని పరీక్ష కేంద్రాల అధికారులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షిద్దాం

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కళావతిబాయి అన్నారు. గురువారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాధాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు నియంత్రణను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని ఆరోగ్యకరమైన జీవనం, భవిష్యత్తు తరాలను రక్షించడానికి దోహదం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ సభ్య దేశాలు 1987లో ప్రపంచ పొగుకు నియంత్రణ దినోత్సవాన్ని ఏర్పాటు చేశాయన్నారు. దేశంలో విస్తృతంగా వ్యాపిస్తున్న వ్యసనాన్ని అరికట్టేందుకు భారతప్రభుత్వం దూమపాన విరమణ హెల్ప్‌లైన్‌ను కూడా ప్రారంభించిందని తెలిపారు. పొగాకు వినియోగం వలన మరణాలకు ప్రధాన కారణం అన్నారు. మధుమేహం 30ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసు ఉన్న పెద్దలలో మొత్తం ఎన్‌సిడిల మరణాలలో 14శాతం పొగాకు కారణంగా ఉంటు న్నాయన్నారు. ఈ నేప థ్యంలో జిల్లాలో కార్య కలాపాలు నిర్వహించడానికి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారులను ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో సమన్వయ సమావేశాల నిర్వహణ, పోలీస్ శాఖ సమన్వయంతో సివోటిపిఏ 2003 అమలు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టడం, సెక్షన్ 4,6 ప్రకారం 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు వారికి సెక్షన్ 7వ ప్రకారం పొగాకు ఉత్పత్తులు విక్రయించ రాదన్నారు. పొగాకు ఉత్పత్తులను మాని వేయాల నుకునే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. కమ్యూనిటి సంస్థలతో కలసి పనిచేస్తూ పొగాకు రహిత భవి ష్యత్తును సృష్టించడంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలన్నారు.



## నిషేధమా...అదేంటి?

*పరకాల-ప్రభాతవార్త:*

మనుషులు ఆరోగ్యాతో చెలగాట మాడుతున్న హానికరమైన గుట్కాను రాష్ట్ర ప్రభుత్వం గత 5రోజుల క్రితమే నిషేదిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఉత్తర్వులను పకడ్బందీగా అమలుపరచాల్సిన సంబంధిత అధికారులు, పోలీసులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో గుట్కా వ్యాపారం పరకాలలో మూడు పువ్వులు..ఆరు కాయలుగా కొనసాగుతుంది.సరైన క్షేత్ర పర్యవేక్షణ లేకపోవడం,అధికారుల నిర్లక్ష్యం కారణంగా హానికరమైన గుట్కా పట్టణ పురవీధుల్లో ఎక్కడపడితే అక్కడ సులభంగా లభిస్తుంది.పరకాల పట్టణంలోని పాన్ డబ్బా,కిరాణా షాపుల్లోకి వెళ్లి అడిగిన సులభంగా లభిస్తుండడంతో నిషేదమా అదేంటని ఎదురు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ చిరు వ్యాపారులు,ప్రభుత్వ ఉత్తర్వులను కఠినంగా అమలు చేయాల్సిన సంబంధిత విభాగాల అధికారులతో పాటు పోలీస్ అధి కారులు మిగతా విషయాలపై చూపుతున్న శ్రద్ధ నిషేదం పై ఎందుకు చూపడం లేదంటున్నారు.ఇన్నటికైనా వెంటనే ఉత్తర్వులను అమలు చేసేందుకు అన్ని ప్రాంతాలలోని డబ్బాలు,కిరాణా షాపులపై దాడి చేస్తే కొంత వరకు కట్టడి చేయవచ్చంటున్నారు.